

మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్ మండలం ఎదులాబాద్‌లో బుధవారం శ్రీగోదాసమేతరంగమన్నార్‌నాయకస్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసిన కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాలు, బొగ్గు గనులశాఖ మంత్రి ప్రహ్లాద్ వెంకటేశ్ జోషి, బిజెపి రాష్ట్ర కార్యదర్శి మాధవి, మల్లారెడ్డి, రామోజీ, ఘట్‌కేసర్ ఎంపిపి సుదర్శన్‌రెడ్డి, బిజెపి జిల్లా, మండల, మున్సిపల్ అధ్యక్షులు విక్రమ్‌రెడ్డి, ప్రవీణ్‌రావు, హనుమాన్ తదితరులు (ప్రభాతవార్త-ఘట్‌కేసర్)

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్



వార్త

# తెలంగాణ అభివృద్ధికి సర్వశక్తులు దారపోస్తా

-దేశ రాజకీయాల్లో తెలంగాణ ఉజ్వల పాత్ర పోషించాలి

-రంగారెడ్డి జిల్లా బంగారు కొండ

-మోదీ అంత గొప్పవారైతే దేశమంత 24గంటల విద్యుత్ ఇవ్వండి

-ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు



**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 25 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి తన సర్వశక్తులు దారపోస్తానని, నా కంఠంలో ప్రాణం ఉన్నంత వరకు తెలంగాణ రాష్ట్రాన్ని ఆగం కాని వ్వనని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు పేర్కొన్నారు. గురువారం ఇబ్రహీంపట్నం మండలంలోని కొంగర కలాన్ గ్రామంలో నూతన జిల్లా కలెక్టర్ సమీకృత కార్యాలయానికి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్‌ను తన కుర్చీలో కూర్చోబెట్టి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం టిఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి ఆధ్వర్యంలో నూతన కలెక్టర్ కార్యాలయం పక్కన స్థలంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వ నిరంకుశ పాలన నడుస్తుందని, కేంద్ర ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు ఏమి చేసిందని ప్రశ్నించారు. భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేనటువంటి అద్భుతమైన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్నాయని అన్నారు. రైతంగానికి రైతుబంధు, రైతు భీమా పథకాలతో పాటు, వ్యవసాయానికి 24 గంటల నిరంతర ఉచిత విద్యుత్ అందించడంతో పాటు రైతులు పండించిన పంటలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమే మద్దతు ధర చెల్లించి కొలుగోలు చేస్తుందన్నారు. ఒక గుంట భూమి ఉన్న రైతు మరణించినా రైతు భీమా పతకం కింద వారం రోజుల్లో రైతు ఖాతాలో రూ. 5లక్షలు పడుతున్నాయని తెలిపారు. వృద్ధులు, వికలాంగులు, ఒంటరి మహిళలు, గీత, నేత కార్మికులకు ఆసరా పథకం కింద పెన్షన్లు అందజేస్తున్నామన్నారు. ఒక చిన్న నిర్లక్ష్యం వల్ల తెలంగాణ రాష్ట్రం సాధించుకోవడానికి 58 సంవత్సరాలు పోరాటం చేయవలసివచ్చిందన్నారు. ఓట్ల కోసం బిజెపి ప్రభుత్వం చిల్లర రాజకీయాలు చేస్తుందని విమర్శించారు. ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడే సమయం ఆసన్నమైందని, ఏ విధంగా పోరాడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామో అదే విధంగా 24 గంటల ఉచిత విద్యుత్‌ను సాధించుకున్నామన్నారు. అభివృద్ధి కార్యక్రమాల కోసం వికారాబాద్, మేడ్చల్, రంగారెడ్డి జిల్లాలోని ప్రతి నియోజకవర్గ ఎమ్మెల్యేలకు రూ.10 కోట్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. రంగారెడ్డి జిల్లా బంగారు కొండ అని కోనియాడారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాదించరుకున్న తరువాత టిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధితో రంగారెడ్డి జిల్లాలో భూముల ధరలకు రెక్కలు వచ్చాయని అన్నారు. కృష్ణ జలగణలో ప్రధాని మోదీ తెలంగాణకు వాటా ఇవ్వకుండ మోసం చేస్తున్నారన్నారు. పట్టణ ప్రగతి, పల్లె ప్రగతితో రాష్ట్రం పచ్చదనంతో ముందుకు పోతుందన్నారు. ఒక్కసారి దెబ్బతింటే 50 ఏళ్లు తెలంగాణ రాష్ట్రం ఆగమైతదన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రం దేశ రాజకీయాల్లో ఉజ్వలమైన పాత్ర పోషించాలన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కార్పోరేట్ శక్తులకు కారుచౌకగా అమ్మి దేశ ప్రజలను మోసం చేస్తుందని విమర్శించారు. ప్రధాని నరేంద్ర మోదీ గొప్పవాడే అయితే తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్నటువంటి 24 గంటల నిరంతర నాణ్యమైన విద్యుత్‌ను దేశమంత ఎందుకు ఇవ్వడంలేదని ప్రశించారు. మతం పేరుతో ఘర్షణలు, అలజడులు సృష్టించేందుకు బిజెపి ప్రయత్నిస్తుందని ఆరోపించారు. విద్యాశాఖ మంత్రి సభితారెడ్డి మాట్లాడుతూ....సిఎం కేసిఆర్ విజన్‌తో పరిపాల సౌలభ్యం కోసం జిల్లాలుగా విడదీసి నూతన కలెక్టరేట్లు నిర్మించారు. తెలంగాణ వస్తే రంగారెడ్డి జిల్లాలో భూముల ధరలు తగ్గుతాయని అన్నవాళ్లకు నేడు రంగరెడ్డి జిల్లాలోని భూముల ధరలు తెలంగాణలో ఎక్కడ లేవు. రంగారెడ్డి జిల్లా అద్యక్షుడు, ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసిఆర్ సారథ్యంలో రంగారెడ్డి జిల్లా అభివృద్ధి దశలో ముందుకు సాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, రోడ్లు, భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి, ఎమ్మెల్యేలు సుదీర్ రెడ్డి, జైపాల్ యాదవ్, కాలె యాదయ్య, ప్రకాష్ గౌడ్, ఎంపిలు రంజిత్ రెడ్డి, ఎమ్మెల్సీలు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



కలెక్టరేట్ ప్రారంభిస్తున్న ముఖ్యమంత్రి కెసిఆర్



కెసిఆర్‌కు స్వాగతం పలుకుతున్న మంత్రి సబితారెడ్డి

# వినాయక ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా చర్యలు చేపట్టాలి

-మేడ్చల్ జిల్లా కలెక్టర్ హరీశ్

-వినాయక చవితి పండుగ నుంచి నిమజ్జనం వరకు పకడ్బంధీగా ఏర్పాట్లు చేయాలి

-జిల్లా కొత్త కలెక్టరేట్‌లో ప్రారంభమైన సమీక్షా సమావేశాలు





మేడ్చల్ జిల్లా నూతన కలెక్టరేట్‌లో జరిగిన వినాయక ఉత్సవాలపై అధికారుల సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ హరీశ్, పాల్గొన్న అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులు



వినాయక ఉత్సవాల సమీక్ష సమావేశంలో పాల్గొన్న అధికారులు, సభ్యులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 25, ప్రభాతవార్త**

వినాయక ఉత్సవాలు ప్రశాంతంగ జరిగేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ హరీశ్ స్పష్టం చేశారు. వినాయక పండుగ నుంచి నిమజ్జనం వరకు పకడ్భంధీగ ఏర్పాట్లు చేయాలని ఆయన ఆదేశించారు. గురువారం మేడ్చల్ జిల్లా శామీర్‌పేట మండలంలోని నూతన కలెక్టరేట్ భవనంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగ జరగటానికి జిల్లాలోని మండలాల, మున్సిపాల్టీలకు చెందిన తహాసీల్దార్లు, ఎంపిడిఓలు, మున్సిపల్ కమిషనర్లు, ఉత్సవ కమిటీ సభ్యులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగ కలెక్టర్ హరీశ్ మాట్లాడుతూ ఈ నెల 31వ తేదీ నుంచి సెప్టెంబరు 9వరకు నిర్వహించే గణేశ్ ఉత్సవాల వేడుకలకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లను చేస్తుందని అన్నారు. జిల్లా వ్యాప్తంగ పండుగలు ప్రశాంత వాతావరణంలో భక్తి పారవశ్యంతో జరిగేలా చూడాలని సూచించారు. జిల్లాలోని అన్ని గ్రామాల్లో, మండలాల్లో, పట్టణాల్లో ఎక్కడ వినాయకుని విగ్రహాల ప్రతిష్ట చేస్తున్నారు. అందుకు సంబంధించి మండపాల ఏర్పాట్లకు రహదారుల మరమ్మతులు, విద్యుత్ సరఫరాకు సంబంధించి వివరాలతో పాటు మండపాల వద్ద పండగ రోజు నుంచి నిమజ్జనం వరకు పూర్తి జరిగే వరకు అన్ని శాఖల ఆయా నిర్వాహకులు సంబంధిత అధికారులకు తెలియజేయాలని కలెక్టర్ సూచించారు. వినాయక చవితి పండగ రోజు నుంచి నిమజ్జనం వరకు అన్ని చెరువుల వద్ద బ్యారికేడ్స్‌ను ఏర్పాటు చేయటంతో పాటు భక్తులకు అందుబాటులో మెడికల్ కిట్లు, త్రాగునీటి సౌకర్యంను ఏర్పాటు చేయాలని ఆర్అండ్‌బి, ఆరోగ్యశాఖ అధికారులు, సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. వినాయక నిమజ్జనానికి మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా వ్యాప్తంగ 17చెరువులు ఉన్నాయని, ఆయా ప్రాంతాల్లో గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని మత్స్యశాఖ అధికారులకు కలెక్టర్ సూచించారు. వినాయక నిమజ్జనంకు సంబంధించి ఆయా చెరువుల, కుంటల వద్ద క్రేన్లను అందుబాటులో ఉంచాలని ఈ విషయంలో సంబంధిత శాఖల అధికారులు ఇప్పటి నుంచే సన్నద్ధం కావాలన్నారు. ఈ సందర్భంగ ఉత్సవ కమిటీ సభ్యులు కొన్ని సమస్యలను సమావేశంలో ప్రస్తావించగ కలెక్టర్ సానుకూలంగ స్పందించారు. ఈ విషయంలో అధికారులతో ఉత్సవ కమిటీ సభ్యులు సహకరించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు నర్సింహ్మారెడ్డి, శ్యాంసన్, జిల్లా రెవెన్యూ అధికారి లింగ్యానాయక్, బాలానగర్ డిసిపి సందీప్, ఆర్డీవోలు రవి, మల్లయ్య, పోలీసు అధికారులు, ఆయా మండలాల తహాసీల్దార్లు, ఎంపిడిఓలు, మున్సిపల్ కమిషనర్లు, ఉత్సవ కమిటీ సభ్యులు, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆధార్ ఓటర్ ఐడి కార్డులు అనుసంధానం చేసుకోవాలి

**ఘట్‌కేసర్, ఆగస్టు 25, ప్రభాతవార్త:**

ఓటర్లు తమ ఆధార్‌కార్డుకు ఓటర్‌ఐడీని అనుసంధానం చేసుకోవాలని ఘట్‌కేసర్ తహాశీల్దార్ ఎన్.విజయలక్ష్మి తెలిపారు. ఎన్‌వీఎస్‌పి వెబ్‌సైట్‌లో సిటిజన్ లాగిన్ ద్వారా ఆన్‌లైన్‌లో ఆధార్-ఓటర్‌కార్డు నంబర్లను లింకు చేసుకోవాలని ఆమె సూచించారు. ఫారం 6బిలో వివరాలు నమోదు చేసి తహాసీల్, మున్సిపల్, గ్రామపంచాయతీ కార్యాలయాల్లో బిఎల్ఓలకు అందజేయాలన్నారు. ఆధార్, ఓటర్‌ఐడీలు అనుసంధానం చేసుకోవడం ద్వారా బోగస్‌ఓట్లను నివారించవచ్చని, ఓటర్ ఒకే చోట ఓటు వేసే అవకాశం ఉంటుందని మండలంలోని ఓటర్లందరూ అనుసంధాన ప్రక్రియను చేయాలని ఆమె సూచించారు. బి ఎల్ఓల ద్వారా విచారణ జరుపుతామని బోగస్ ఓట్లను తొలగించనున్నట్లు ఆమె పేర్కొన్నారు.

## మార్కెట్ కమిటీ ఆవరణలో రూ.5 లకే భోజనం



రూ.5 లకు భోజన పథకాన్ని ప్రారంభించి రైతులకు వడ్డిస్తున్న ఎమ్మెల్యే ఆనంద్

**వికారాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త :** అన్నదాతలకు ప్రతి సోమ, గురువారాల్లో వికారాబాద్ మార్కెట్ కమిటీ ఆవరణలో రూ.5 లకే భోజన సదుపాయం కల్పించడం అభినంధనీయమని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. హరే కృష్ణ వారి సౌజన్యంతో వికారాబాద్ మార్కెట్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న రూ.5 భోజన పథకాన్ని గురువారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, సుదూర ప్రాంతాల నుంచి రైతులు వికారాబాద్ మార్కెట్‌కు రావడం జరుగుతుందని, పంట తూకం సమయాల్లో భోజనం లభించక తీవ్ర ఇబ్బందులు పడేవారని, రూ.5 లకు భోజన వసతితో అన్నదాతల ఆకలి తీరనుందని తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వికారాబాద్ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ డాక్టర్ ముద్ద దీప మాట్లాడుతూ, అందరికి అన్నం పెట్టే అన్నదాత ఆకలి తీర్చేందుకు తమకు సహకరిస్తున్న హరేకృష్ణ వారికి వికారాబాద్ మార్కెట్ కమిటీ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మేక శేఖర్‌రెడ్డి మాట్లాడుతూ, హరేకృష్ణ వారు ప్లేట్ భోజనానికి రూ.33.25 లకు అందజేస్తే, వికారాబాద్ మార్కెట్ కమిటీ రూ.28.25 భరించి రైతుల వద్ద కేవలం రూ.5 తీసుకుని భోజనం అందజేయనున్నట్లు తెలిపారు. వికారాబాద్ మార్కెట్‌కు వచ్చిన అన్నదాత ఆకలితో ఇంటికి వెళ్ళకూడదని ఓ మంచి కార్యక్రమాన్ని వికారాబాద్ మార్కెట్ కమిటీ చేపట్టిందని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పుష్పలతారెడ్డి, క్రిష్ణారెడ్డి, అనంత్‌రెడ్డి, గోపాల్, శివారెడ్డిపేట్ పీఏసీఎస్ చైర్మన్ ముత్యంరెడ్డి, వికారాబాద్ ఎంపీపీ చంద్రకళ, మార్కెట్ కమిటీ కార్యదర్శి జె.వెంకట్‌రెడ్డి, సూపర్ వైజర్ సాయికుమార్, నాయకులు డాక్టర్ భక్తవత్సలం, శ్రీనివాస్‌గౌడ్, విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సైబరాబాద్ కమిషనరేట్‌లో ఏటీఎం సేవలు ప్రారంభం



ఏటీఎంను ప్రారంభిస్తున్న సీపీ అవినాష్ మహంతి

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త :** సైబరాబాద్ పోలీస్ కమీషనరేట్ ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన హెచ్‌డీఎఫ్‌సీ ఏటీఎం కేంద్రాన్ని గురువారం సైబరాబాద్ జాయింట్ సీపీ అవినాష్ మహంతి ఐపీఎస్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... సైబరాబాద్ పోలీస్ కమీషనరేట్‌లో సిబ్బంది సౌకర్యార్థం హెచ్‌డిఎఫ్‌సీ బ్యాంక్ యాజమాన్యం ముందుకొచ్చి ఏటీఎం కేంద్రాన్ని ఏర్పాటు చేయడంపై హర్షం వ్యక్తం చేశారు. హెచ్‌డీఎఫ్‌సీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ బద్రి విశాల్ మాట్లాడుతూ.... సుమారు 28ఏళ్లుగా సేవలందిస్తున్న బ్యాంకింగ్ రంగంలో సేవలందిస్తుంద న్నారు. ఈ ఏటీఎం ద్వారా 15రకాల సేవలను పొందవచ్చున్నారు. నగదు ఉపసం హరణతో పాటు, బిల్లుల చెల్లింపు, పిన్ సెటప్, తక్షణ రుణాలను పొందడం వంటి సర్వీసులు అందుబాటులో ఉంటాయన్నారు. ఈకార్యక్రమంలో అడ్మిన్ డీసీపీ ఇందిర, సీఏఆర్ హెడ్ క్వార్టర్స ఏడీసీపీ రియాజ్, సీఎస్ డబ్ల్యూ ఏడీసీపీ వెంకట్‌రెడ్డి, ఎస్టేట్ ఆఫీసర్ మట్టయ్య, అడ్మిన్ ఆర్ఐ అరుణ్ కుమార్, బద్రి విశాల్(సీనియర్ వైస్ ప్రెసిడెంట్), తాజుద్దీన్ మసూద్(వైస్ ప్రెసిడెంట్), జోస్ స్టీఫెన్(సీనియర్ వైస్ ప్రెసి డెంట్), హర్ష చోత్రాణి(బ్రాంచ్ మేనే జర్), శ్రేయాసోని రిలేషన్‌షిప్ మేనేజర్, సత్యనారాయణ ఉపాధ్యక్షులు ఉన్నారు.

# నిలబడతారా.. విపక్షాలకు జై కొడతారా

-లైబ్రరీ చైర్మన్ పోకడపై పార్టీలో చర్చోపచర్చలు

**ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** జిల్లాలో ఎక్కడా లేని విధంగా తాండూరు టీఆర్ఎస్‌లో లుకలుకలు రోజు రోజుకు పెరిగిపోతున్నాయి. ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి వర్గీయుడుగా, తెరవెనక స్కెచ్ వేస్తుంటారని ప్రచారంలోకి వచ్చిన లైబ్రరీ చైర్మన్ మురళీకృష్ణ గౌడ్ కొంతకాలంగా అనుసరిస్తున్న పోకడలు పార్టీలో చర్చనీయంగా మారాయి. లైబ్రరీ పదవి నుంచి దించేస్తామని ఎమ్మెల్యే వర్గీయులు బాహాటంగా ప్రకటనలు చేయడం, ఇటీవల మురళీకృష్ణ గోడలపై రాతల ద్వారా ప్రచారం చేసుకోవడం వంటి పరిణామాలు అనేక సందేహాలకు దారి తీస్తున్నాయి. ఆటోలపై ప్రభుత్వ పథకాల గురించి పోస్టర్లు వేయించి వార్తల్లోకి ఎక్కారు. పార్టీ నిబంధనలను ఉల్లంఘించి సొంత ఎజెండా అమలు చేయడం వెనక కారణాలేమిటని ప్రశ్నలు ఉదయిస్తున్నాయి. ఇప్పటి వరకు ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డికి, ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డి మధ్య జరుగుతున్న వార్ తారస్థాయికి చేరుకున్న తరుణంలో మురళీ వ్యవహారం సందట్లో సడేమియాగా మారింది. గతంలో యంగ్ లీడర్ తరఫున వివిధ కార్యక్రమాలు చేసినప్పటికీ రాజకీయంగా గుర్తింపు రాలేకపోయింది. చురుకుగా వ్యవహరించే రోహిత్‌రెడ్డి రాజకీయ రంగప్రవేశం చేయడంతో తాండూరు రాజకీయాల్లో ఒక్కసారిగా మార్పు చోటు చేసుకుంది. ఇన్నాళ్లూ రాజకీయ అవకాశాలు దక్కక నిరాశగా ఉన్న యువతలో ఉత్సాహం నెలకొంది. టీఆర్ఎస్‌లో దూకుడు పెంచిన రోహిత్‌ను అప్పట్లో మంత్రి మహేందర్‌రెడ్డి సస్పెండ్ చేయించారు. పట్టువదలని విక్రమార్కుడుగా ప్రజల్లోకి వెళ్లిన రోహిత్ కాంగ్రెస్‌లో చేరి టిక్కెట్ దక్కించుకుని ఎమ్మెల్యేగా గెలుపొందారు. అప్పట్లో ఆయన వెంట ఉన్న 10 మంది కీలకమైన నేతల్లో మురళీకృష్ణ ఒకరు. కాంగ్రెస్‌లో ధారాసింగ్, డాక్టర్ సంపత్, పట్లోళ్ల నర్సింహులు, శ్రీనివాసాచారీ, ఉత్తమ్‌చంద్, జనార్ధన్‌రెడ్డి, రాజారత్నం, గురురాజ్ జ్యోషి తదితర నేతలు ఎమ్మెల్యే విజయంలో కీలకపాత్ర పోషించారు. అందులో మురళీకృష్ణ కూడా ఉన్నారు. కానీ ఎమ్మెల్యే విజయం వెనక తన పాత్ర కీలకమని ప్రచారం చేయించారని పార్టీ వర్గాలు అంటున్నాయి. ఎమ్మెల్యే రోహిత్ సిఫారసు మేరకు మంత్రి సబితారెడ్డి, జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు లేఖ ఇవ్వడంతో మురళీకి లైబ్రరీ చైర్మన్ పదవి దక్కింది. ఈ పదవి వచ్చిన కొద్ది రోజులకే ఇరువరి మధ్య అగాధం ఏర్పడింది. పార్టీ శ్రేణులకు ఎమ్మెల్యే వద్ద అపాయింట్‌మెంట్ రాకుండా చేశారని మురళీకృష్ణపై పెద్ద ఎత్తున ఆరోపణలు వచ్చాయి. అంతేకాకుండా ఒంటెద్దు పోకడలు అనుసరిస్తున్నారని, తమను కలువనీయకుండా అడ్డుపడుతున్నారని పార్టీ శ్రేణులంతా ఎమ్మెల్యే వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. అయినప్పటికీ ఎమ్మెల్యే పార్టీ శ్రేణులను నచ్చజెప్పినా ప్రయోజనం లేకపోయింది. సీనియర్ నేతలంతా ఎమ్మెల్యే తండ్రి విఠల్‌రెడ్డి వద్ద మురళీ అనుసరిస్తున్న తీరుపై ఏకరువు పెట్టారు. ఆయన వల్ల భవిష్యత్‌లో పార్టీకి తీవ్ర నష్టం వాటిల్లుతుందని సూచించడంతో తప్పనిసరి పరిస్థితిలో పక్కనబెట్టారు. అప్పటి నుంచి క్రమంగా ఎమ్మెల్యేకు దూరమవుతూ వచ్చిన లైబ్రరి చైర్మన్ సొంత ఎజెండాతో తిరుగుబాటు బావుటా ఎగురవేశారు. ప్రత్యేకించి ఎమ్మెల్యేకు వైరిగా ఉన్న వారితో దోస్తానా చేస్తున్నట్లు సమాచారం. కీలకమైన ఇద్దరు విపక్ష నేతలతో మంచి సంబంధాలు నెలకొల్పినట్లు ఎమ్మెల్యే వర్గీయులకు పక్కా ఆధారాలు లభించాయి. వీటన్నింటిపై పార్టీ శ్రేణులు తెలియజేసినా ఎమ్మెల్యే మౌనం వహించారు. ఈ క్రమంలో మురళీకృష్ణ తాండూరు గోడలపై రాయించిన నినాదాలు ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా ఉన్నాయంటూ అభ్యంతరాలు వ్యక్తమైనాయి. అధికార పార్టీలో ఉంటూ ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా వ్యవహరించడం తగదని వారు అంటున్నారు. లైబ్రరీ చైర్మన్ ఎజెండా వెనక ఉన్న అదృశ్య శక్తులు ఎవరని ప్రశ్నిస్తున్నారు. యంగ్‌లీడర్స్ కార్యక్రమాలను గతంలో చేపట్టిన మురళీకృష్ణ అనూహ్యంగా కొంతమంది పాత టీమ్‌తో టచ్‌లోకి వచ్చారు. ప్రజలతో పెద్దగా సంబంధాలు లేని ఈ వ్యక్తి చేస్తున్న రాజకీయాలు ఎవరి ప్రయోజనాల కోసమని టీఆర్ఎస్‌లోని పలువురు సీనియర్ లీడర్లు ప్రశ్నిస్తున్నారు. ఏనాడూ ఫోన్ లిఫ్ట్ చేయని వ్యక్తి వల్ల ఏం ప్రయోజనమని అంటున్నారు.

టిక్కెట్ కేటాయింపు విషయంలో అధిష్టానం సిట్టింగ్‌లకే ప్రాధాన్యత ఇస్తుందని తెలిసినా లైబ్రరీ చైర్మన్ ఎవరికి మేలు చేయాలని యత్నిస్తున్నారని యూత్ లీడర్లు అనిల్‌బాండ్, జగన్, ఇలియాస్ తదితరులు ప్రశ్నిస్తున్నారు. ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేసే సత్తా ఆయనకు లేదని, విపక్ష నేతలకు జై కొట్టేందుకే తెర వెనక రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. గతంలో ఓ సుద్ధ కంపెనీ యజమానిని బెదిరింపులకు పాల్పడినందుకే మురళీకృష్ణ గనులపై విజిలెన్స్ దాడులు జరిగాయని అంటున్నారు.

## రాష్ట్రంలో విద్యార్థులకు తీవ్ర అన్యాయం

- పాఠశాలలకు, వసతి గృహాలకు సొంత భవనాలు లేక అవస్థలు
- విద్యార్థుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి
- బీసీ సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు రాజ్‌కుమార్



ఆర్డీఓ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేస్తున్న నేతలు.

**తాండూరు, ఆగస్టు 25, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని బీసీ సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు, తాండూరు నియోజకవర్గ కన్వీనర్ కందుకూరి రాజ్‌కుమార్ ఆరోపించారు. గురువారం బీసీ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కన్వీనర్ రాజ్‌కుమార్ ఆద్వర్యంలో విద్యార్థులతో కలిసి ఆర్డీఓ కార్యాలయ ముట్టడి కార్యక్రమం చేపట్టారు. తెలంగాణ మత్స్య శాఖ హైదరాబాద్ ప్రమోటర్ దీపిక, పెద్దెముల్ వైస్ ఎంపీపీ మధులత, బీసీ సంఘం రాష్ట్ర నాయకులు సయ్యద్ షుకూర్ తదితరులతో కలిసి పట్టణంలోని శివాజీచౌక్ నుండి ఆర్డీఓ కార్యాలయం వరకు ప్లకార్డులు ప్రదర్శిస్తూ విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆర్డీఓ కార్యాలయం ముందు బైటాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం విద్యార్థుల సమస్యలను పూర్తిగా విస్మరించిందని ఆరోపించారు. ఫీజురియంబర్స్ మెంట్, స్కాలర్ షిప్ అందకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. బడ్జెట్ లేదంటూ బీసీ విద్యార్థులకు విదేశీ విద్యకు దూరం చేస్తున్నారని మండిపడ్డారు. జిల్లా కలెక్టరేట్ భవనాలు, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాలకు మాత్రం నిధులు పుష్కలంగా ఉన్నాయని ఎద్దేవా చేశారు. గురుకుల పాఠశాలలు, వసతి గృహాలకు సొంత భవనాలు లేక విద్యార్థులు చదువలేక పోతున్నారని అన్నారు. ప్రభుత్వం స్పందించి దరఖాస్తు చేసుకున్న ప్రతి విదేశీ విద్యకు రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. గతంలో 2007లో ఆర్ కృష్ణయ్య అమర నిరాహరధీక్ష చేపడితే అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ఆర్ ఫీజు రియంబర్స్‌మెంట్‌ను ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. తెలంగాణ ప్రభుత్వం బీసీ విద్యార్థులకు కేవలం 50శాతం మాత్రమే రియంబర్స్‌మెంట్ ఇస్తుందని, దీంతో విద్యార్థులు మధ్యలోనే చదువుకు దూరమైతున్నారని అన్నారు. ప్రభుత్వం స్పందించి వెంటనే విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం జిల్లా నాయకులు గడ్డం వెంకటేష్, మహిళా అధ్యక్షురాలు జ్యోతి, వివిద మండలాల, కుల సంఘాల బీసీ అధ్యక్షులు నరేందర్, లక్ష్మణ చారీ, పరమేష్, నరసింహ, నాయకులు రాము ముదిరాజ్, జుంటుపల్లి వెంకట్, తాండ్ర నరేష్, కిరణ్, అజిత్‌కుమార్, సురేందర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కంపుకొడుతున్న జాతీయ రహదారి

-విచ్చల విడిగా వ్యర్థాల పారబోత

**నందిగామ ఆగస్టు25, ప్రభాతవార్త :** నందిగామ మండలం 44వ బైపాల్ జాతీయ రహదారిపై విచ్చలవిడిగా వ్యర్థాలను పారబోయడంతో వచ్చిపోయే ప్రయాణీకులకు, వాహనదారులకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. స్వచ్ఛ భారత్, స్వచ్ఛ తెలంగాణలో భాగంగా పరిశుభ్రతకు పెద్దపీట వేయాలని స్థానిక ప్రజాప్రతినిధులు హెచ్చరికలు జారీ చేయడంతో కొందరూ రాత్రివెళ్లలో వ్యర్థపు పదార్థాలను రహదారుల పక్కన, కల్వర్టులను ఎంచుకొని పారబోస్తున్నారు. మరికొందరూ గ్రామాల్లో చికెన్, మటన్ షాపులో మటన్ అమ్మె క్రమంలో వాటి నుండి తీసిన వ్యర్థ పదార్థాలను ప్లాస్టిక్ సంచులో నింపి గుట్టు చప్పుడు కాకుండా జాతీయ రహదారుల పక్కన పారబోయడం నిత్యతంతువుగా మారింది. కుళ్ళిన వ్యర్థపదార్థాలతో జాతీయ రహదారిపై ప్రయాణించే వారికి దుర్గంధం వెదజల్లడంతో ఇబ్బందులకు గురవుతున్నామని విచారం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైన సంబంధిత శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ చూపి వ్యర్థాలను రహదారుల పక్కన పారబోయకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



నందిగామ శివారులో బైపాస్ జాతీయ రహదారి పక్కన పారబోసిన వ్యర్థాల సంచుల దృశ్యం

# అర్హులందరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు

## బొగ్గు పెన్షన్‌దారులకు పింఛన్ పెంచాలని వినతి



మంత్రి ప్రహ్లాద్‌జోషికి వినతిపత్రం అందజేస్తున్న బొగ్గుశాఖ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు

**ఘట్‌కేసర్, ఆగస్టు 25, ప్రభాతవార్త:** బొగ్గు పెన్షన్ దారులకు పింఛన్ పెంచాలని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి ప్రహ్లాద్‌జోషికి సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్, ఆల్‌ఇండియా కోల్ పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు బుధవారం వినతి పత్రం అందజేశారు. ఘట్‌కేసర్ మండలం ఎదులాబాద్‌కు విచ్చేసిన మంత్రి ని కలిసి వారు తమ సమస్యను వివరించారు. 1998లో ప్రవేశపెట్టిన కోల్‌మైన్స్ పెన్షన్ పథకం ప్రకారం కోల్‌ఇండియా, సింగరేణి విశ్రాంత ఉద్యోగులు, అధికారులు పెన్షన్ పొందుతున్నారని తెలిపారు. పెన్షన్ గత 24 సంవత్సరాలుగా సమీక్షించక ఒక పైసా కూడా పెంచలేదని, సింగరేణి జీలో దాదాపు 84 వేల మంది కోల్‌ఇండియాలో దాదాపు నాలుగున్నర లక్షల మందికి పెన్షన్ పెంచకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. బొగ్గు గని విశ్రాంత ఉద్యోగులకు కరవు భత్యంతో కూడిన పెన్షన్ పెంచాలని వినతి పత్రం సమర్పించారు. అసోసియేషన్ నాయకులు దండం రాజ్ రాంచందర్‌రావు, ఆకవందర్ వేణుమాధవ్, వర్గం ప్రభాకర్, ప్రకాష్ రావు, లక్ష్మీనారాయణ, సత్యనారాయణ, మల్లయ్యలు మంత్రిని కలిశారు.

## టిఆర్ఎస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం: ఎమ్మెల్యే

**పెద్దశంకరంపేట, ఆగస్టు 25 ప్రభాతవార్త:** టిఆర్ఎస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అన్నారు. గురువారం నారాయణఖేడ్ క్యాంపు కార్యాలయంలో పెద్దశంకరంపేట మండలం దానంపల్లి గ్రామానికి చెందిన వార్డు సభ్యులు పి.రమేష్, పి. నాగరాజ్ లక్ష్మయ్య, బాలకృష్ణమ్మతోపాటు గ్రామానికి చెందిన ఆయా పార్టీల నాయకులు లక్ష్మయ్య, పుట్ల సాయిలు, కట్ట వెంకయ్య, గాండ్ల విఠల్, కట్ట చిన్నరవి, కట్ట యాదగిరి, ఉప్పరి రమేష్, బేతయ్య, శివ కుమార్‌తో పాటు 200 మంది టీఆర్ఎస్ పార్టీలోచేరారు. వారికి ఎమ్మెల్యే కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సిఎం కేసీఆర్ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుపై ప్రజలకు నమ్మకం పెరిగిందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ జంగం శ్రీనివాస్, వైస్ ఎంపీపీ లక్ష్మీ రమేష్, రైతు బంధు అధ్యక్షులు సురేష్‌గౌడ్, కో-ఆప్షన్ సభ్యులు యాదుల్ హుస్సేన్, శివాయిపల్లి సర్పంచి నరేష్, ఉప సర్పంచి అంజయ్య, మంగలి రాములు, కట్ట బాగయ్య, అడివయ్య, శశిధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దళితబంధు పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే

**హవేళిఘనపూర్, ఆగస్టు 25 ప్రభాతవార్త:** దళితబంధు పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. గురువారం జక్కన్నపేట గ్రామంలో దళితబంధు లబ్ధిదారుల యూనిట్లను ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దళితబంధు పథకం ద్వారా లబ్ధిదారులు ఆర్థికంగా ఎదగాలన్నారు. పాడి గేదెలకు కావాల్సిన పశుగ్రాసం అందించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం లబ్ధిదారులు ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డిని శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో జిల్లాపరిషత్ వైస్‌చైర్మన్ లావణ్యరెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ విజయలక్ష్మి, ఎంపీడీవో శ్రీరామ్, టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాప సాయిలు, టీఆర్ఎస్ పార్టీ నాయకులు సతీష్‌రావు, మాజీ సర్పంచి సామంతుల సత్యనారాయణ, రామచంద్రారెడ్డి, నరేందర్‌రెడ్డి, నవీన్, పశువైద్య సిబ్బంది సల్లాహుద్దీన్, పంచాయితీ కార్యదర్శి, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## వినాయక మండపాలకు పర్మిషన్ తీసుకోవాలి : ఎస్ఐ

**నిజాంపేట, ఆగస్టు 25 ప్రభాతవార్త:** గణేష్ నవరాత్రి ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలని ఎస్ఐ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో గురువారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో శాంతి సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక మండపాలకు పర్మిషన్ తీసుకోవాలన్నారు. అలాగే గణేష్ నవరాత్రి ఉత్సవాలకు డీజేలకు ఎలాంటి అనుమతులు లేవన్నారు. మండపాల వద్ద మద్యం తాగకూడదని, అసాంఘిక కార్యక్రమాలు, చట్ట వ్యతిరేక కార్యక్రమాలు నిర్వహించరాదని తెలిపారు. ఊరేగింపు వాహనం ఇతర మతాల ప్రార్థన మందిరాల వద్ద నిలపరాదని, ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించరాదని, ముఖ్యంగా ప్రజలను రెచ్చగొట్టేలా ఉపన్యాసాలు, నినాదాలు చేయరాదని సూచించారు. గణేష్ మండపాల వద్ద విద్యుత్ కోసం సంబంధిత అధికారుల అనుమతి తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ ప్రతాప్, రైటర్ రాజు, మాజీ కోఆప్షన్ సభ్యులు అబ్దుల్ అజీజ్, టీఆర్ఎస్ నాయకులు గేరుగంటి లక్ష్మీనర్సింలు, పోలీస్ సిబ్బంది, గణేష్ మండపాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిడివో, ఎపివోలకు సన్మానం

**కొల్చారం, ఆగస్టు 25 ప్రభాతవార్త:** మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో గురువారం ఏపీవో మైపాల్‌రెడ్డి అధ్యక్షతన మండలంలోని ఫీల్డ్ అసిస్టెంట్లకు ఈజీఎస్ పనుల నిర్వహణపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫీల్డ్ అసిస్టెంట్లు ఎంపీడీవో ప్రవీణ్, ఏపీవో మైపాల్‌రెడ్డిలను శాలువాలతో సన్మానించారు. అనంతరం ఫీల్డ్ అసిస్టెంట్లు మాట్లాడుతూ తిరిగి మళ్లీ విధుల్లోకి వచ్చిన తరువాత ఈ రోజు మొదటి సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ప్రవీణ్, ఏపీవో మైపాల్‌రెడ్డిలను సన్మానించడం జరిగిందన్నారు. బాధ్యతాయుతంగా పనులు నిర్వహిస్తామని తెలపారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్లు సత్యనారాయణ, బాల్‌రాజు, అంజం, ఆంజనేయులు, దుర్గేష్, మల్లేష్, వెంకటాపూర్ తదితరులు పాల్గొన్నారు.

### భద్రత మెరుగుపరచడంతో పాటు పలు అంశాలపై చర్చ

నాగారం ఆగస్టు25,ప్రభాతవార్త : పబ్లిక్ ఫస్ట్ సంకలనం చేసిన ఉబెర్ యొక్క 2021 ఇండియా ఎకనమిక్ ఇంపాక్ట్ రిపోర్ట్ ఆర్థిక ప్రభావ నివేదికలో ఏ విధంగా రైడర్లు ,డ్రైవర్లు ,విస్తృత శ్రేణిలో కమ్యూనిటీకి 44,600 కోట్ల రూపాయలను ఆర్థిక వ్యవస్థ కోసం 2021లో సృష్టించడం ద్వారా ఆన్ డిమాండ్ ఆర్థిక వ్యవస్థను సమూలంగా మార్చడంలో సహాయపడినది వెల్లడించింది. ఈ ఆర్థిక తోడ్పాటు భద్రత మెరుగుపరచడం,పరిశ్రమ యొక్క సస్టెయినబిలిటీ వెనుక ఉన్న అంశాలను గురించి లోతుగా ఈ నివేదిక చర్చించిడంతో పాటు పలు అంశాలను వెల్లడించింది.

## వజ్రోత్సవాలను విజయవంతం చేయండి

**చిన్నశంకరంపేట, ఆగస్టు 25,ప్రభాతవార్త :** సెప్టెంబరు 15 మెదక్ ద్వారాక గార్డెన్‌లో నిర్వహించే వజ్రోత్సవాలను విజయవంతం చేయాలని ఎస్టీయు జిల్లా అధ్యక్షుడు ప్రణీద్‌కుమార్ పిలుపునిచ్చారు. గురువారం చందంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్టీయు కరపత్రికను ఉపాధ్యాయులతో కలిసి ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో ఎస్టీయు నాయకులు గోపాల్, పోచయ్య, శివప్రసాద్, జహీర్, జబ్బర్, గోపాల్, సత్యనారాయణ,వేణు, రాజేశ్వర్‌రెడ్డి,మహేశ్వర్, రజనికాంత్ పాల్గొన్నారు.

## చేతిరాతపై విద్యార్థులకు శిక్షణ

**టేక్మాల్, ఆగస్టు 25 ప్రభాతవార్త:** మండల పరిధిలోని ధనూర ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు చేతి రాతపై ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. చేతిరాత నిపుణులు ఎజాస్ ఆహ్మద్ సిద్దిపేట విద్యార్థులకు చేతిరాతపై శిక్షణ ఇచ్చారు. అక్షరాలను ఇందులో మండల ఇంచార్జ్ ఎంఇఓ నీలకంఠం పాఠశాల చైర్మెన్ శాతయ్య, గ్రామ సర్పంచ్ గౌతమ్, ప్రధానోపాధ్యాయులు సంజీవయ్య,త ఉపాధ్యాయులు వరప్రసాద్, కిరణలత, ప్రభాకర్ శ్రావన్‌కుమార్, రమేష్,నుస్రత్ బేగంలున్నారు.

### సామర్థ్యాలను అలమర్చుకోవడంతో ఉన్నతమైన విలువలు

శామిర్‌పేట ఆగస్టు 25,ప్రభాతవార్త : అత్యంత రివార్డింగ్ కో-బ్రాండెడ్ క్రిడిడ్ కార్డును అందుబాటులోకి తీసుకువచ్చేందుకు టాటా న్యూ హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు తమ భాగస్వామ్యాన్ని ప్రకటించాయి.టాటా న్యూ ప్లస్ హెచ్‌డిఎఫ్‌సి కార్డు ,టాటా న్యూ ఇన్ఫినిటీ హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ క్రెడిట్ కార్డు పేరిట ఈ కార్డును రెండు వేరియంట్లలో విడుదల చేస్తున్నారు.టాటా న్యూ వినియోగదారులు టాటా న్యూ యాప్ ద్వారా క్రెడిట్ కార్డుకు దరఖాస్తు చేసుకోవచ్చు సరళమైన మరింత రివార్డింగ్ అనుభవానికి కార్డు వివరాలను యాప్ ద్వారా పొందవచ్చు కార్డు రెండు వేరియంట్ల రూపే అలాగే వీసా నెట్‌వర్కుల్లో లభిస్తాయి.ఈ కార్డులు రెండూ బ్రాండ్ల సామర్థ్యాలను అలమర్చుకోవడం ద్వారా ఉన్నతమైన విలువలు అలాగే వినియోగదారులకు ఏకీకృతమైన అనుభవాన్ని అందిస్తాయి.

### మంత్రి తన్నీరు హరీష్‌రావు

**సిద్దిపేట రూరల్, ఆగస్టు 25, ప్రభాతవార్త :** దేశంలో ఏ రాష్ట్రంలోని విధంగా పేదల కోసం సిఎం కెసిఆర్ సంక్షేమ పథకాలను అమలు చేస్తూ అర్హులకు అందిస్తున్నారని రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. నారాయణ రావుపేట మండల కేంద్రంలో మంత్రి తన్నీరు హరీష్‌రావు గురువారం రూ. 12 కోట్లతో 24 అభివృద్ధిపనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. గ్రామంలో విలేజ్ ఫంక్షన్ హాల్‌ను ప్రారంభించి నూతనంగా 569 మంది లబ్ధిదారులకు ఆసరా పింఛన్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నారాయణరావుపేట మండలానికి నూతనంగా 569 పింఛన్లు మంజూరు చేశామని ఇప్పటికే4288 మందికి ఆసరా పింఛన్లు అందించడం జరుగుతుందన్నారు.అర్హత కలిగి ఉన్న ప్రతి ఒక్కరిని గుర్తించి పింఛన్లు అందిస్తామన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా రూ. 2016 పింఛను అందించడం జరుగుతుందన్నారు. సిఎం కెసిఆర్ ఇంటికి పెద్ద కొడుకు లాగా కులం, మతం అనే తేడా లేకుండా అందరికి పింఛన్లు అందిస్తున్నారని తెలిపారు. పక్క రాష్ట్రాలైన కర్ణాటక, మహారాష్ట్రలో పేదింటి ఆడపిల్లల పెళ్లికి ఒక్క రూపాయి కూడా ఇవ్వడం లేదన్నారు. కానీ మన రాష్ట్రంలో కళ్యాణలక్ష్మీ, షాదిముబారక్ పథకాల ద్వారా రూ. 1 లక్ష 116 అందించడం జరుగుతుందన్నారు. రైతులకు 24 గంటల ఉచిత కరెంటు, రైతు బీమా, రైతుబంధు అందించడం జరుగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం వద్దన్నా రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు తొలి ఫలితం నారాయణరావుపేట మండలానికే అందిందన్నారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలను ఇంగ్లీష్ మీడియంలోకి మార్చి విద్యా భోదన చేస్తున్నామన్నారు. నారాయణరావుపేట మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, జడ్పీ చైర్మన్ రోజాశర్మ, సుడా చైర్మన్ మారెడ్డి రవీందర్‌రెడ్డి, అర్డీఓ అనంతరెడ్డి, ఎంపిపి ఒగ్గు బాలకృష్ణ, జడ్పీడిసి లక్ష్మీ, సర్పంచ్ శశి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న మంత్రి హరీష్‌రావు



ఓపెన్ స్కూల్ వాల్ పోస్టర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

## ఓపెన్ స్కూల్ అడ్మిషన్లను సద్వినియోగం చేసుకోవాలి

**హుస్నాబాద్ టౌన్, ఆగస్టు 25, ప్రభాతవార్త :** చదువుకు దూరమై, చదువుకుందామనే ఆసక్తి ఉన్న విద్యార్థులు ఓపెన్ స్కూల్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఓపెన్‌స్కూల్ జిల్లా కోఆర్డినేటర్ ఎస్ వెంకటస్వామి, మీర్జాపూర్ స్టడీ సెంటర్ కోఆర్డినేటర్ వి.వేణుగోపాల్ అన్నారు. గురువారం హుస్నాబాద్‌తో పాటు మండలంలోని మీర్జాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలలో వేరు వేరుగా ఏర్పాటు చేసిన సమావేశాల్లో వారు మాట్లాడుతూ చదువుకోవాలనే ఆసక్తి ఉండి 15 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరు ఓపెన్ టెన్త్,17 సంవత్సరాలు నిండిన విద్యార్థులు ఇంటర్ మీడియట్‌లో అడ్మిషన్ తీసుకోవచ్చన్నారు. ఈ సందర్భంగా ఇంటర్ మీడియట్ చదివే విద్యార్థులకు ఒకే సంవత్సరంలో పూర్తవుతుందన్నారు.అడ్మిషన్లతో పాటు పూర్తి వివరాల కోసం ఈ నెల 31లోపు 9490220271కు సంప్రదించాలని సూచించారు.

## విశాలమైన స్థలంలో గ్రామపంచాయతీ నిర్మించాలి

### -హుస్నాబాద్ ఎమ్మెల్యేకు విన్నవించిన సముద్రాల గ్రామస్థులు



ఎమ్మెల్యే సతీష్‌కుమార్‌ను కలిసిన సముద్రాల గ్రామస్థులు

**కోహెడ, ఆగస్టు 25, ప్రభాతవార్త :** మండలంలోని సముద్రాల గ్రామంలో నూతనంగా నిర్మించే గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని ప్రస్తుతం ఉన్న స్థలంలో కాకుండా విశాలమైన ప్రదేశంలో నిర్మించడానికి కృషి చేయాలని కోరుతూ గురువారం సముద్రాల గ్రామస్తులు హన్మకొండలోని ఎమ్మెల్యే నివాసంలో కలసి వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో పిఎసిఎస్ మాజీ వైస్ చైర్మెన్ కొల్ల రాంరెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ గుండ తిరుపతి, టిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు చాడ శ్రీనివాస్‌రెడ్డి, టిఆర్ఎస్ బిసి సెల్ మండల అధ్యక్షుడు గోపగోని సుభాష్‌గౌడ్, మండల ప్రచార కార్యదర్శి గడ్డం బాపురెడ్డి, వార్డు సభ్యులు గుండ రాము, టిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు గుండ ప్రవీణ్, ఎల్లం, బొల్లం అంజి, ఉప్పుల దేవేందర్, సంగెం శ్రీధర్, పవన్‌చారి, శ్రీకాంత్, శేఖర్, సూరి తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన వంటేరు

**జగదేవ్‌పూర్, ఆగస్టు 25(ప్రభాతవార్త):**

మండల కేంద్రంలోని నబీనగర్ గ్రామానికి చెందిన మంద సాయిలు బుధవారం ప్రమాదవశాత్తు హైమాక్స్ లైట్ల స్తంభంపై నుంచి పడి మృతిచెందాడు. విషయం తెలుసుకున్న రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి మృతుడి కుటుంబాన్ని గురువారం పరామర్శించి రూ.10వేల ఆర్థిక సహాయం అంద జేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మృతుని కుటుంబానికి ప్రభుత్వం తరపున సహాయం అందేలా కృషి చేస్తానన్నారు. ఆయన వెంట టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పనగట్ల శ్రీనివాస్‌గౌడ్, చాట్లపల్లి సర్పంచ్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు రాచర్ల నరేష్, మండల కో-ఆప్షన్ సభ్యుడు సయ్యద్ ఎక్బాల్, ఎంపిటిసి కవితశ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.

## హుస్నాబాద్‌లో కాంగ్రెస్‌కు ఎదురుదెబ్బ...!

### -బిజెపిలో చేరిన నియోజకవర్గ ఇంచార్జి బొమ్మ శ్రీరామ్

**హుస్నాబాద్, ఆగస్టు 25,ప్రభాతవార్త :** హుస్నాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి ఎదురుదెబ్బ తగిలిందని చెప్పక తప్పడం లేదు. 50 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీతో అనుబంధం ఉన్న మాజీ ఎమ్మెల్యే బొమ్మ వెంకన్న కుమారుడు బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి గురువారం ఢిల్లీలో బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా, రాష్ట్ర ఇంచార్జీ తరుణ్‌చుగ్ సమక్షంలో బిజెపి కండువా కప్పుకున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో హుస్నాబాద్ ఎమ్మెల్యే బరిలో నిలిచేందుకు ప్రయత్నం చేసిన మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్‌రెడ్డికి కాంగ్రెస్ అధిష్టానం టికెట్టు ఇవ్వకపోవడంతో స్వలాభం కోసం అతడు కాంగ్రెస్ పార్టీని వీడి టిఆర్ఎస్ పార్టీలో చేరి, ఇటీవల తిరిగి కాంగ్రెస్ చేరడంతో మనస్తాపానికి గురైన శ్రీరామ్ అనుచరులతో సహ బిజెపిలో చేరినట్లు స్పష్టమౌతుంది.ఏది ఏమైనా కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీని ఒంటరిగా పోరాడి నలబై వేల సభ్యత్వాలు చేసిన నాయకుడు శ్రీరామ్‌చక్రవర్తి నేడు కాంగ్రెస్ పార్టీ నుండి బిజెపిలో చేరడంతో పార్టీలోని సీనియర్ నాయకులు,కార్యకర్తలు ఆందోళనకు గురవుతున్నారు.ఏది ఏమైనా బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి పార్టీని వీడడం పట్ల నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీలో ముసలం పుట్టడంతో పాటు రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఎదురుదెబ్బ తగిలే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయని రాజకీయ విశ్లేషకులు ఆరోపిస్తున్నారు.

'వార్త'కు స్పందన

## త్వరలో రామవరం ప్రభుత్వ ఆసుపత్రిపై విచారణ

### జిల్లా వైద్యాధికారి డాక్టర్ కాశీనాథ్



వైద్యులతో మాట్లాడుతున్న ఎంపిటిసి లింగాల శ్రీనివాస్

**హుస్నాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త :** గురువారం అక్కన్నపేట మండలం లోని రామవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 'సమయ పాలన పాటించని డాక్టర్లు' శీర్షికతో 'వార్త'లో ప్రచురించిన కథనానికి జిల్లా వైద్యాధికారి డా కాశీనాథ్ స్పందించారు. ఈ సందర్భంగా ఆయన గురువారం ప్రభాతవార్తతో మాట్లాడుతూ రామవరం ఆసుపత్రిపై త్వరలో విచారణ నిర్వహించి విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తూ సమయ పాలన పాటించని అధికారులపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

**ఆసుపత్రిని సందర్శించిన ఎంపిటిసి...**

రామవరం గ్రామంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్లు సమయ పాలన పాటించడం లేదని ప్రభాతవార్తలో కథనం ప్రచూరంచడంతో స్పందించిన ఎంపిటిసి లింగాల శ్రీనివాస్ గురువారం ఆసుపత్రిని సందర్శించారు.ఈ సందర్భంగా ఆసుపత్రిలో వైద్యులతో మాట్లాడారు. రామవరం గ్రామం చుట్టూ గిరిజన తండాలు ఉన్నాయని ప్రస్తుతం సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందుతున్న నేపథ్యంలో వైద్యులు సమయ పాలన పాటించి పేద మధ్య తరగతి రోగులకు బాసటగా నిలవాలని సూచించారు.వైద్యులు,సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చూస్తూ ఊరుకోమన్నారు.

## విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా నారాయణ

**చేర్యాల, అగస్టు 25, ప్రభాతవార్త:**

విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ మాతృ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా చేర్యాల మండలం అకునూర్ గ్రామానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయులు కొడ్తదండి నారాయణను సంఘం రాష్ట్ర అధ్యక్షులు వేములవాడ మదన్మోహన్ సూచన మేరకు నియమించినట్లు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చొల్లేటి కృష్ణమాచారి గురువారం తెలిపారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా తమను నియమించినందుకు రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులకు నారాయణ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ చేర్యాల పట్టణ అధ్యక్షులు మేర్గోజు సత్యనారాయణ, ఉపాధ్యక్షులు రాళ్లబండి భాస్కర్, ప్రధాన కార్యదర్శి పోలోజు శ్రీహరి నారాయణను అభినందించారు.



చిన్నశంకరంపేటలో మాట్లాడుతున్న బిజెపి నాయకులు

## ఆర్ఎస్ఎస్ స్వయం సేవకులపై దాడిచేస్తాననడం దారుణం

**చిన్నశంకరంపేట, ఆగస్టు 25,ప్రభాతవార్త:** రెండు రోజుల క్రితం నల్గొండలో ఓ వర్గానికి చెందిన వ్యక్తులు గుండాలుగా వ్యవహరించి ఆర్ఎస్ఎస్ స్వయం సేవకులను చంపేస్తానని బహిరంగంగా నినాదాలు చేసినప్పటికి రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం హస్యాస్పదంగా ఉందని భాజాపా మండల అధ్యక్షుడు మంగళి యాదగిరి అన్నారు. గురువారం చిన్నశంకరంపేటలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో భాజాపా నాయకులు పట్లోరి పోగుల రాజు, మూర్తి అశోక్, వనంనర్సింలు, మహెందర్, భూపాల్,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో 9 మండలాల్లో 70 భగవద్గీత పాఠశాలలు

**న్యాల్‌కల్, ఆగస్టు 25, ప్రభాతవార్త:** మొక్కై వంగనిది మ్రానై వంగదు అన్న సత్యాన్ని గ్రహించి చిన్ననాటి నుంచే హిందూ సంస్కృతి సాంప్రదాయాల పట్ల అవగాహన కల్పించేందుకు సంగారెడ్డి జిల్లాలోని 9 మండలాల్లో భగవద్గీత పాఠశాలలు ప్రారంభం అయ్యాయి. జిల్లాలోని న్యాల్‌కల్ మండలంతో పాటు నారా యణఖేడ్, పెద్దశంకరంపేట, అల్లాదుర్గం, కల్హేర్, నాగల్‌గిద్ద, నిజాంపేట, రేగోడ్, అందోల్ మండలాల్లో 70వరకు భగవద్గీత పాఠశాలలు కొనసాగుతున్నట్లు శ్రీమత బ్రహ్మానంద మయి ట్రస్టు జిల్లా డైరెక్టర్ ఓంకార్‌యాదవ్ పేర్కొన్నారు. కార్యక్రమంలో లక్ష్మణ్‌జీ, దుర్యోదన్, నవీన్, సాయికుమార్, రాంసింగ్, కళావతి, పోచయ్య, మౌనిక, మల్లీశ్వరి, ఆచార్యులు, మాతాజీలు పాల్గొన్నారు.

## ఘనంగా బీపీ మండల్ జయంతి వేడుక



బీపీ మండల్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న నాయకులు

**హుస్నాబాద్ రూరల్, ఆగస్టు 25,ప్రభాతవార్త :** హుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో గురువారం బిందేశ్వరప్రసాద్ 104వ జయంతి వేడుకలను యాదవ చైతన్య రాష్ట్ర అధికార ప్రతినిధి గొర్ల దేవేందర్‌యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న హాజరై మాట్లాడుతూ బిసిల కోసం బీపీ మండల్ చేసిన పోరాటాలను గుర్తు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ అయిలేని అనితశ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్లు మ్యాదరబోయిన వేణుయాదవ్, వల్లపు రాజు, బొజ్జ హరీష్, బిసి నాయకులు మేకల వీరన్న యాదవ్, పచ్చిమట్ల రవిందర్‌గౌడ్, కొమురయ్య, మల్లయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కొమ్ముల బాబుకు ఘన నివాళి




కొమ్ముల బాబు చిత్రపటానికి పూలమాల వేస్తున్న సిపిఐ నాయకులు

**హుస్నాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త :** ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యదర్శి కొమ్ముల బాబు పదవ వర్థంతిని గురువారం సిపిఐ కార్యాలయంలో పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గడిపె మల్లేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బాబు విద్యార్థి ఉద్యమాలలో చురుకుగా పాల్గొనేవారన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు సంజీవరెడ్డి, సుదర్శనచారి, విద్యార్థి యువజన నాయకులు జనగాం రాజ్ కుమార్, చింతకింది కుమార్, గడిపె సుజిత్, శోభ, అక్బర్, చంద్రయ్య పాల్గొన్నారు.

## లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ

**బెజ్జంకి, అగస్టు 25, ప్రభాతవార్త :** మండల పరిధిలోని గాగిల్లపూర్, గుగ్గిళ్ల, దాచారం, బెజ్జంకి, పోతారం, చీలాపూర్‌పల్లి, గుండారం గ్రామాల్లో గురువారం ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పలువురు లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మీ చెక్కులను అందించారు. ఆయన వెంట ఎంపిపి లింగాల నిర్మల, ఎఎంసి చైర్మన్ కచ్చు రాజయ్య, వైస్‌చైర్మన్ లక్ష్మారెడ్డి, సర్పంచ్‌లు అన్నాడి సత్యనారాయణరెడ్డి, చింతలపల్లి సంజీవరెడ్డి, కవ్వ లింగారెడ్డి, పెంటమీది శ్రీనివాస్,సీతలక్ష్మీ, కనగండ్ల రాజేశం, టిఅర్ఎస్ నాయకులు చింతకింది శ్రీనివాస్‌గుప్తా, బోనగిరి శ్రీనివాస్, ఎల శేఖర్, బాబు, దీటి రాజు ఉన్నారు.

## మనస్థాపంతో యువకుడి ఆత్మహత్య

**పాపన్నపేట, ఆగస్టు 25, ప్రభాతవార్త:** మనస్థాపంతో ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని పొడ్చన్‌పల్లి గ్రామంలో గురువారం జరిగింది. ఎస్ఐ విజయ్‌నారాయణ కుమార్ కథనం ప్రకారం... పొడ్చన్‌పల్లి గ్రామానికి చెందిన తిమ్మన్నగారి శ్రీకాంత్‌రెడ్డి (33) వ్యాపారం చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. 13 సంవత్సరాల క్రితం కుర్తివాడ గ్రామానికి చెందిన రూపతో ప్రేమ వివాహం చేసుకున్నాడు. అయితే 2 సంవత్సరాలక్రితం భార్య రూప గొడవపడి ఇంటి నుంచి వెళ్లిపోవడంతో మనోవేదనకు గురయ్యాడన్నారు. కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితుల వద్ద పలుమార్లు భార్య విషయమై మనోవేదన పడుతూ బాధపడేవాడన్నారు. జీవితంపై విరక్తి పొందిన శ్రీకాంత్‌రెడ్డి గ్రామ శివారులోని తన కోళ్ల ఫారమ్ వద్దకు వెళ్లి ఇనుపు రాడ్‌కు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని ఎస్ఐ విజయ్‌నారాయణ కుమార్ తెలిపారు. మృతుడి తండ్రి వెంకట్‌రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వివరించారు.

## కడుపు నొప్పి భరించలేక యువతి అత్మహత్య

**బెజ్జంకి, అగస్టు 25, ప్రభాతవార్త:** కడుపు నొప్పి భరించలేక యువతి అత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని వడ్లూరు గ్రామంలో గురువారం జరిగింది. ఎస్ఐ ఆవుల తిరుపతి కథనం ప్రకారం.. సుస్మిత (20) కొద్దిరోజులుగా కడుపు నొప్పితో బాధపడుతుందని తండ్రి తెలిపాడు. స్థానికంగా ఉన్న అర్ఎంపి వద్ద చికిత్స తీసుకున్నా ఫలితం లేకపోవడంతో రెండు రోజుల్లో ప్రైవేటు అసుపత్రికి తీసుకెళ్తామని సర్ది చెప్పి ఉదయం పొలం పనులకు వెళ్ళామని తిరిగి వచ్చి చూసేసరికి ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుందని తండ్రి చెప్పారు. తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అవుల తిరుపతి తెలిపారు.

## పాడి గేదే మృతి - రూ. లక్ష నష్టం

**చిన్నశంకరంపేట, ఆగస్టు 25,ప్రభాతవార్త:** దళిత బంధు పథకం ద్వారా మంజూరైన పాడి గేదే మృతి చెందిన సంఘటన మండల పరిధి చందంపేటలో గురువారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన నర్సింలు కొన్ని నెలల క్రితం దళిత బంధు పథకం ద్వారా డైరి యూనిట్ మంజూరైంది. కాగా అతడు పాడి గేదేలను ఖరీదు చేశాడు. ఓ గేదే గర్భంతో ఉండగా ప్రమాదవశాత్తు తీవ్ర రక్త స్రావమై మృతి చెందింది. పాడి గేదే విలువ లక్ష రుపాయలు ఉంటుందని నర్సింహులు తెలిపారు.



మృతి చెందిన పాడి గేదే

# పేదలు, దళితుల అసైన్డ్ భూములకు పట్టాలు ఇవ్వాలి

**కొమురవెల్లి, ఆగస్టు 25, ప్రభాతవార్త :**

పేదలు, దళితుల ఆధీనంలో ఉన్న అసైన్మెంట్, తదితర భూములకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో గురువారం రౌండ్‌టేబుల్ సమావేశం జిల్లా సహాయ కార్యదర్శి రాంసాగర్ సర్పంచ్ తాడూరి రవీందర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్, టిడిపి, సిపిఎం పార్టీలతో పాటు వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాళ్లబండి శశిధర్ మాట్లాడుతూ తరతరాలుగా పేదలు కాస్తుకుచేసుకుంటున్న అసైన్డ్ భూములతోపాటు ఇతరభూములకు ధరణిలో పాస్ పుస్తకాలు రాలేదని, దీనివల్ల పేదల భూములకు రక్షణ లేకుండా పోయిందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో దళితులకు మూడు ఎకరాల భూమి ఇస్తామని మోసం చేసిందన్నారు.ప్రభుత్వం భూములు ఇవ్వకున్నా పర్వాలేదు కానీ ఉన్న భూములు లాక్కునే ప్రయత్నం చేయవద్దన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పేదల అధీనంలో ఉన్న భూములకు పట్టాలు అందించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కనకరాజు, అంజిరెడ్డి, వివిధ పార్టీల నాయకులు రాములు, చారి, సత్తిరెడ్డి, బాలకిషన్, భాస్కర్, దాపరి ప్రశాంత్ పాల్గొన్నారు.

# జాగ్రత్తలు పాటిద్దాం-అధిక దిగుబడులు పొందుదాం

**మనూర్, ఆగస్టు 25, ప్రభాతవార్త:**

పంటల సాగులో రైతులు వ్యవసాయ అధికారుల సూచనలు పాటిస్తూ జాగ్రత్తతో సాగు చేసుకుంటే అధిక దిగుబడులు పొందే అవకాశాలు ఉంటాయని ఏడిఏ కరుణాక్‌రెడ్డి సూచించారు. గురువారం మండలంలోని ఎల్గోయి గ్రామంలో రైతులు సాగుచేసుకుంటున్న వానాకాలం పంటలను పరిశీలించారు. పంటల దిగుబడికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు అవగాహన కల్పించారు. పిఎం కిసాన్ పథకంలో ఆర్హులైన రైతులు ఆగస్టు 31వ తారీఖు వరకు ఈ-కేవైసి విధిగా చేసుకోవాలన్నారు. ఈ-కేవైసి చేసుకున్న రైతులకు మాత్రమే వారి బ్యాంక్ ఖాతాల్లో నగదు జమ అవుతుందని, అందుకు ఈ-కేవైసి చేసుకోని రైతులు వెంటనే మీ-సేవా కేంద్రాల్లో ఈ-కేవైసి చేసుకోవాలని వివరించారు. కార్యక్రమంలో ఏఇఓ ప్రవీణ్‌కుమార్, రైతులు గుండన్న ఉన్నారు.

**పంటలను పరిశీలించిన ఏడిఏ**

**న్యాల్‌కల్, ఆగస్టు 25, ప్రభాతవార్త:**

రైతులు సాగుచేస్తున్న పంటలను సహాయ వ్యవసాయ సంచాలకులు భిక్షపతి గురువారం పరిశీలించారు. మండలంలోని చినిగేపల్లి గ్రామాన్ని భిక్షపతి సందర్శించి గ్రామంలో రైతులు సాగు చేస్తున్న పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు పంట దిగుబడి కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. పత్తి పంటకు పేను బంకతెగులు ఆశించినట్లు గుర్తించామన్నారు. ఆకుల అడుగు భాగం నుంచి రసం పీల్చి ఆకులు దొనెలుగా మారి మొక్క ఎదుగుదల కుంటు పడుతుందన్నారు. పేను బంక తెగులు నివారణకు ఏసిటామి ప్రిడ్ 0.2 గ్రాములు లీటరు నీటిలో కలిపి పంటపై పిచికారి చేసుకోవాలని రైతులకు సూచించారు. పంటకు పచ్చదోమ తెగులు సోకితే నివారణకు ఎసిఫెట్ 1.5 గ్రాములను లీటరు నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలన్నారు.వ్యవసాయ అధికారులు సూచించిన సూచనలు పాటిస్తూ పంటలను సాగు చేసుకుంటే అధిక దిగుబడులు పొందే అవకాశం ఉంటుందని సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తీరణ అధికారులు షరీఫ్, రైతులు మాజిద్, లాలప్ప, వెంకట్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## చేవెళ్లలో ఘనంగా భూలక్ష్మమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన


చేవెళ్ళలో విగ్రహ ప్రతిష్ఠాపనకు వచ్చిన చేవెళ్ల సర్పంచ్ శైలజ,సహకార సంఘం చైర్మన్ వెంకట్‌రెడ్డిలను సన్మానించిన అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు

**చేవెళ్ల, ఆగస్టు 25, ప్రభాతవార్త**
చేవెళ్ల మండల కేంద్రంలోని అంబేద్కర్‌నగర్‌కాలనీలో గురువారం భూలక్ష్మమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో ఘనంగా జరిగింది.చేవెళ్ళ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం నుండి అంబేద్కర్ కాలనీ వరకు భూలక్ష్మమ్మ విగ్రహంను ఊరేగింపుగా తీసుకువచ్చి భక్తి శ్రద్దలతో ప్రతిష్టించారు. అంబేద్కర్ యువజన సంఘం నాయకులు చిన్నెంకి శ్రీనివాస్,కొజ్జెంకి దర్శన్, కందవాడ మాణిక్యం, కందవాడ బాల్‌రాజ్‌ల అద్వర్యంలో ఘనంగా విగ్రహం ప్రతిష్టించారు.అంబేద్కర్ కాలనీలో పండుగా వాతావరణం నెలకొంది. ప్రతి ఒక్కరు ఇంటి ముందు శుభ్రం చేసుకుని విగ్రహ ప్రతిష్ఠాపనకు స్వాగతం పలికారు. కాలనీలో అన్నదానం కార్యక్రమంను నిర్వహించారు.విగ్రహ ప్రతిష్ఠాపనకు వచ్చిన చేవెళ్ల సర్పంచ్ బదారి శైలజా ఆగిరెడ్డి, సహకార సంఘం చైర్మన్ దేవర వెంకట్‌రెడి సమత దంపతులతో పాటు ఉప సర్పంచ్ గంగి యాదయ్య, మాజీ ఉప సర్పంచ్ శ్రీనివాస్ యాదవ్, యువజన కాంగ్రెస్ అద్యక్షుడు మద్దెల శ్రీనివాస్‌లను సంఘం సభ్యులు ఘనంగా శాలువాలతో ఘనంగా సన్మానించారు.

## యువత స్వయం ఉపాధిలో రాణించాలి

**తలకొండపల్లి ఆగస్టు25,ప్రభాతవార్త :** యువత స్వయం ఉపాధిలో రాణించాలని ఎంపిపి నిర్మల శ్రీశైలం గౌడ్ పేర్కొన్నారు.గురువారం తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామంలో నూతన ఏర్పటు చేసిన ఆర్‌ఎస్ మెడికల్ జనరల్ స్టోర్స్ కాలే రాజు ఆధ్వర్యంలో ఎంపిపి నిర్మల శ్రీశైలం గౌడ్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కో ఆప్షన్ సభ్యులు మూజీబుర్ రహేమాన్,కూన రవి కుమార్,ఉప సర్పంచ్ అజీజ్,ఎంపిటిసి అంబాజీ, ప్రదీప్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ ఏమి రెడ్డి,భగవాన్ రెడ్డి,చౌదర్ పల్లి సర్పంచ్ చంద్రయ్య,ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి,రామస్వామి,అక్షర ,కాలే శేఖర్,యువకులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

**తలకొండపల్లి ఆగస్టు25,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల పరిధిలోని మెదక్‌పల్లి గ్రామానికి చెందిన తిక్కల పార్వతయ్య అనారోగ్యంతో మృతి చెందాడంతో ఈ విషయం తెలుసుకున్న సర్పంచ్ ధరణి శివ శంకర్ రెడ్డి ఇంటి వెళ్లి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయంగా 3వేల రూపాయలు జర్నలిస్ట్ నాయకులు దరువుల శంకర్ రూ.1000 అందజేశారు.అదే విధంగా విషయం తెలుసుకున్న జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ మృతుడి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 3వేల రూపాయలను ఆర్థిక సాయంగా ఉప సర్పంచ్ నరేష్ రాజ్ చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎస్.నరేష్,రైతు సమన్వయ సమితి గ్రామ కమిటీ అధ్యక్షుడు అల్వాల సత్యనారాయణ గౌడ్,టిఆర్‌ఎస్ నాయకులు మార్చి మల్లయ్య,తిక్కల సత్యం, మార్చ్ దశరథం,దరువుల రాములు,ఎస్,కృష్ణ,దరువుల రాంచంద్రయ్య, కుటుంబ సభ్యులు ,నరేందర్ గౌడ్,శ్రీను, లాలయ్య, కుమార్, రమేష్, కృష్ణయ్య,తదితరులు పాల్గొన్నారు.

## తలకొండపల్లి మండలంలో ముగిసిన బోనాలు


పోమమ్మ బోనాల సందర్భంగా బోనం ఎత్తిన ఎంపిపి నిర్మల శ్రీశైలం గౌడ్,మహిళల దృశ్యం

**తలకొండపల్లి ఆగస్టు25,ప్రభాతవార్త :**
తలకొండపల్లి మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో గురువారం బోనాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు.గత రెండు మూడు రోజులుగా మండలంలో నిర్వహిస్తున్న పోచమ్మ మైసమ్మ బోనాలు గురువారం మండల పరిధిలోని మెదక్‌పల్లి,జంగారెడ్డి పల్లి,వెల్జాల్,రాంపూర్,గట్టుఇప్పలపల్లి ,పడకల్,చుక్కాపూర్ గ్రామంలో బోనాలు ముగిశాయి.ఆయా గ్రామాల్లోని ప్రజలు సాయంత్రం వేళల్లో బోనాల ఊరేగింపు నిర్వహించి దేవతలకు కొబ్బరికాయలు కోడిపుంజులతో నైవేద్యం సమర్పించారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## షాబాద్ హనుమాన్ దేవాలయంలో వస్తువుల ధ్వంసం

**-దేవాలయాన్ని సందర్శించిన చేవెళ్ల ఏసీపీ రవీందర్‌రెడ్డి**


హనుమాన్ దేవాలయంలో గ్రామస్థులతో మాట్లాడుతున్న చేవెళ్ల ఏసీపీ

**షాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త :**
షాబాద్ మండల కేంద్రంలోని హనుమాన్ దేవాలయంలో గుర్తుతెలియని వ్యక్తులు చొరబడి వస్తువుల ధ్వంసానికి పాల్పడిన సంఘటన బుధవారం రాత్రి చోటుచేసుకుంది. సంఘటన స్థలాన్ని చేవెళ్ల ఏసీపీ రవీందర్‌రెడ్డి, షాబాద్ సీఐ ఆశోక్‌లు సందర్శించారు. గ్రామస్థులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు గురువారం ఉదయం భక్తులు ఆలయానికి వచ్చి చూడగా ఆలయంలో బల్బులు, నల్లాలు, టైల్స్, స్విచ్ బోర్డులు, పగిలిపోయి ఉన్నాయి. వెంటనే స్థానిక యువత ఆలయం వద్దకు చేరుకుని పోలీసులకు సమాచారం ఇచ్చారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ఆలయంలో ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు ఉద్దేశపూర్వకంగా ధ్వంసం చేసినట్టు గుర్తించారు. విధ్వంసానికి పాల్పడిన వారిని పట్టుకుని కఠినంగా శిక్షించాలని గ్రామస్థులు పోలీసులను డిమాండ్ చేయడంతో త్వరలోనే వారిని పట్టుకుని కఠినంగా శిక్షిస్తామని, అందరూ సామరస్యంగా ఉండాలని పోలీసులు తెలిపారు.

## పర్యావరణ రక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

**కొత్తూర్, ఆగస్టు 25, ప్రభాతవార్త :**
పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు మొక్కలు నాటండి పర్యావరణం కాపాడండి. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని పలువురు కౌన్సిలర్లు చంద్రకళరాజేందర్‌గౌడ్, కోస్గి శ్రీనివాస్, మాదారం నర్సింహ్మా గౌడ్ పిలుపునిచ్చారు. వనమహోత్సవంలో భాగంగా కొత్తూర్ పురపాలికలో గురువారం కొత్తూర్ మున్సిపాలిటీ పరిధిలోని కొత్తూర్, తిమ్మాపూర్ ఇంటింటికి మొక్కలు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ....ప్రతి ఒక్కరు విధిగా మొక్కలు నాటాలని విజ్ఞప్తి చేశారు. రోజురోజుకు పెరుగుతున్న కాలుష్యాన్ని తగ్గించేందుకు కేవలం చెట్ల ద్వారా సాధ్యమవుతుందన్నారు. వాతావరణ సమతుల్యత పాటించేందుకు చెట్లు ఎంతో అవసరమన్నారు. కావున ప్రతి ఒక్కరు తమతమ విధిగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలన్నారు. ఈకార్యక్రమంలో మహేష్‌గౌడ్, ప్రమోద్‌గౌడ్, ప్రకాష్‌గౌడ్, టెంపుల్ శ్రీనివాస్, వినోద్‌గౌడ్, మంగలి కృష్ణయ్య, శ్రీరాములు, అరుణ, ప్రసన్న, విజయ్, వేణు, సిబ్బంది తదితరులు ఉన్నారు.


మొక్కలు పంపిణీ చేస్తున్న కౌన్సిలర్లు

# కల్తీ చాయ్ పత్తి తరలిస్తున్న వ్యక్తుల అరెస్ట్..

**-వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ కోటిరెడ్డి**

**వికారాబాద్, ఆగష్టు 25, ప్రభాతవార్త :**
కల్తీ చాయ్‌పత్తి ని విక్రయించేందుకు తరలిస్తున్న వ్యక్తులను జిల్లా టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకున్న సంఘటన బుధవారం మోమిన్‌పేట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చేసుకుంది. ఈ విషయమై మోమిన్‌పేట్ పోలీస్‌స్టేషన్‌లో జిల్లా ఎస్పీ ఎన్.కోటిరెడ్డి గురువారం విలేకర్ల సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు. బుధవారం సాయంత్రం సమయంలో జిల్లా టాస్క్‌ఫోర్స్ ఇంచార్జి ఇన్‌స్పెక్టర్ ఎం.వెంకటేశం, పోలీసు సిబ్బందితో కలిస మోమిన్‌పేట మండలం మొరంగపల్లి చౌరస్తాలో విశ్వసీయ సమాచారం మేరకు తనిఖీలు చేపట్టారు. ఓ ప్యాసంజర్ ఆటోను తనిఖీ చేయగా, పూడూరు మండలం మిర్జాపూర్ గ్రామానికి చెందిన మ్యాదరి సుధాకర్ వద్ద ఓ సంచిలో నకిలీ చాయ్‌పత్తి కనిపించింది. అతణ్ణి అదుపులోకి తీసుకుని విచారించగా, నకిలీ చాయ్‌పత్తి అని ఒప్పుకొన్నాడు. ఒడిస్సా రాష్ట్రం గంజాం జిల్లా, కోడలా మండలం భటాకలి గ్రామానికి చెందిన జగన్నాథ్ బిసోయి అనే వ్యక్తి వద్ద నకిలీ చాయ్‌పత్తిని కిలో 145 రూపాయలకు కొనుగోలు చేసి కిలో రూ.180 కి విక్రయిస్తానని సుధాకర్ ఒప్పుకొన్నారు. దీంతో జగన్నాథ్ బిసోయి ఫతేనగర్‌లో నివాసం ఉంటున్న ఇంటిపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడి చేసి అతణ్ణి అదుపులోకి తీసుకుని విచారించగా, తమిళనాడు రాష్ట్రం కొండూరు నుంచి తక్కువ క్వాలిటీ కలిగిన చాయ్‌పత్తిని కొనుగోలు చేసి రకరకాల కెమికల్స్ కలిపి చాయ్‌పత్తి రంగు, వాసన వచ్చేలా తయారు చేసి వివిధ కంపెనీల స్టిక్కర్లలో ప్యాక్ చేసి



విలేకర్ల సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ కోటిరెడ్డి

విక్రయించి సొమ్ము చేసుకుంటానని నింధితుడు ఒప్పుకొన్నారు. నింధితుడు వద్ద నుంచి 42 క్వింటాళ్ల నకిలీ చాయ్‌పత్తిని, 2 ప్యాకింగ్ మిషన్లు, 7 ఐడీ ఎసీఓఎల్ కంపనీ బ్యారల్లు, 2 అనుటెక్ కంపెనీ వెయింగ్ మిషన్లు సీజ్ చేసి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. జగన్నాథ్ బిసోయిని ఎ-1 నింధితుడిగా, మ్యాదరి సుధాకర్‌ను ఎ-2 నింధితుడుగా పరిగణిస్తూ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్పీ కోటిరెడ్డి తెలిపారు. ఇదే తరహాలో మరో నకిలీ చాయ్‌పత్తి నింధితులను జిల్లా టాస్క్‌ఫోర్స్ పోలీసులు, కోటపల్లి పోలీస్టేషన్ సిబ్బంది బుధవారం సాయంత్రం కోటపల్లి మెయిన్‌రోడ్డు పక్కన ఉన్న బాంబే టీ స్టాల్ యజమాని కల్తీ టీ పౌడర్ వాడున్నారని విశ్వసనీయ సమాచారం మేరకు అట్టి వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారించారు. మహారాష్ట్ర కు చెం



పోలీసులు పట్టుకున్న కల్తీ చాయ్‌పత్తి

దిన మహబూబ్ గత కొంత కాలంగా కోటపల్లిలో ఉంటూ టీస్టాల్ నడుపుతున్నాడు. కర్ణాటక రాష్ట్రానికి చెందిన వసంత గిరి గో స్వామి వద్ద నకిలీ చాయ్ పత్తిన రూ.300 కొనుగోలు చేసి అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు నింధితుడు ఒప్పుకొన్నాడు. దీంతో వంసత గోస్వామిని అదుపులోకి తీసుకుని విచారించగా, నకిలీ చాయ్‌పత్తిని అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు పోలీసు విచారణలో ఒప్పుకొన్నారు. అతని వద్ద నుంచి 20 క్వింటాళ్ల వివిధ కంపెనీల చాయ్‌పత్తి, 60 కిలోల కల్తీ చాయ్‌పత్తి, 10 కిలోల ఎంఎస్‌కె ఆరెంజ్ ఫుడ్ కలర్, 2 డాబ్బాల వెనీల పౌడర్, తూకం కాంటాలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ వివరించారు. వంసత గిరి గోస్వామిని ఎ-1 గా, మహబూబ్ ను ఎ- 2, నింధితులుగా పరిగణిస్తూ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్పీ కోటిరెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో వికారాబాద్ డీఎస్పీ సత్యనారాయణ, టాస్క్ ఫోర్స్ సీఐ వెంకటేశం, ఎస్ఐ ప్రశాంత్ వర్ధన్, మోమిన్‌పేట్ ఎస్ఐ విజయ్‌ప్రకాష్ పాల్గొన్నారు.

# పెద్ద కుమారుడిగా సిఎం కెసిఆర్ ఆసరా పెన్షన్లు అందజేత

**-పంపిణీలో పాల్గొన్న ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి**
**-కొత్తగా 1438 మందికి పంపిణీ**

**బొంరాస్‌పేట్,ఆగస్టు25ప్రభాతవార్త :**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా మంజూరి చేసిన పెన్షన్లను బొంరాస్‌పేట్ మండల పరిషత్ కార్యాలయం అవరణలో కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి లబ్ధిదారులకు అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా వైరస్ ప్రభావంతో ఆర్థిక పరిస్థితి ఇబ్బందిగా మారడంతో గత మూడు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్నాయని అన్నారు.ఇప్పుడు 57 సంవత్సరాలు నిండిన వృద్దులు,వికలాంగులు,ఒంటరిమహిళలకు ప్రతి ఒక్కరికి కొత్తగా పెన్షన్లను మంజూరు చేయడం జరిగిందన్నారు.మొదటి విడతలో మంజూరు కాలేనివారికి రెండవ విడతలో మంజూరు చేయడం జరుగుతుందన్నారు.ఈ నెల 30వ తేది వరకు మీసేవా కేంద్రాల ద్వార మంజూరు కోసం కొత్తగా దరఖాస్తు చేసుకోవాలన్నారు.ముఖ్యమంత్రి కేసిఆర్ మహిళలకు పెద్ద కుమారునిగా ఉండిఅసరా పెన్షన్లను అందిస్తున్నారని తెలిపారు.కొత్తగా బొంరాస్‌పేట్ మండలంకు కొత్తగా 14వందల 38మందికి మంజూరుకావడం జరిగిందన్నారు.ఇప్పటి వరకు మొత్తం 10వేల మందికి 1 కోటి 50 లక్షల మందికి పెన్షన్లు ఇస్తున్నట్లు అయన తెలిపారు.మహిళల కోసం మీషన్‌భగీరథ ద్వార ప్రతి ఇంటికి నల్లల ద్వార త్రాగునీరు అందించడం జరుగుతుందన్నారు.కళ్యాణలక్ష్మి ద్వార ఆడపిల్లల పెళ్ళికోసం లక్షల రూపాయాల ఆర్థిక సహాయంను తల్లిదండ్రులకు అందించడం జరుగుతుందన్నారు.రైతులకు 24గంటల పాటు ఉచిత విద్యుత్‌ను అందిస్తున్న భారతదేశంలో తెలంగాణ రాష్ట్ర మాత్రమే అన్నారు.రైతుబంధు ద్వార పంటపెట్టుబడి కోసం 10వేల రూపాయ


పెన్షన్ కార్డులను అందిస్తున్న ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి.

లు,రైతుమృతి చెందిన వెంటనే వారి కుటుంబసభ్యులకు 5లక్షల రూపాయాలు అందించి వారికి అండగా నిలుస్తుందన్నారు.పక్కన్న ఉన్న రాష్ట్రలతో పాటుగా భారతదేశంలో ఎక్కడ కూడా ఇన్ని సంక్షేమ పథకాలు అమలు చేయడం లేదని అయన అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ జయమ్మ,ఎంపిటీసి శ్రావణ్‌గౌడ్,జడ్పిటిసి చౌహన్ అరుణదేషు,ఎంపిపి హేమీబాయి,వైస్‌ఎంపిపి సుదర్శన్‌రెడ్డి,ఎంపిడిఓ పాండు,తాలుక అధికార ప్రతినిధి టిటి రాము నాయక్,పార్టీ అధ్యక్షులు యాదగిరి,విష్ణువర్ధన్‌రెడ్డి,మహేందర్‌రెడ్డి,మాజీ వైస్ ఎంపిపి నారాయణరెడ్డి,యూత్ నాయకులు నరేష్‌గౌడ్, రవిగౌడ్, మల్లేష్ గౌడ్,హీరునాయక్,నేహ్రూనాయక్,వివిధ గ్రామాల ఎంపిటీసిలు తిరుపతయ్య,నర్సింహనాయక్,వెంకటమ్మ,ఎల్లప్ప,జగదీశ్వర్,సర్పంచ్‌లు వెంకటమ్మ, హన్మంతు,వెంకట్‌రెడ్డి,వివిధ గ్రామాల మహిళలు పాల్గోన్నారు.

## ప్రతి పౌరుడు సహాయ కార్యక్రమాలు చేస్తూనే ఉండాలి

**- పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి**


వేద పాఠశాలకి ఇన్వర్టర్‌ను అందజేసిన పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి.

**షాద్‌నగర్, ఆగస్టు 25, (ప్రభాతవార్త) :** ప్రతి పౌరుడు ఏదో ఒక సహాయ కార్యక్రమాలు చేస్తూనే ఉండాలని పాలమూరు చారిటబూల్ ట్రస్ట్ ఛైర్మన్, బీజేపీ సీనియర్ నాయకుడు పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి కోరారు. గురువారం ఫరూఖ్‌నగర్ మండలం కిషన్ నగర్ గ్రామ పంచాయతీలో ఉన్న వేద పాఠశాలలకు జంగమ వేద పాఠశాల విద్యార్థులు, జంగమ సమాజ పెద్దల సమక్షంలో పాలమూరు చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు, షాద్‌నగర్ నియోజకవరగ బీజేపీ సీనియర్ నాయకుడు పాలలమూరు విష్ణువర్ధన్‌ర్రెడ్డి ఇన్వెర్టర్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుత... ప్రతి ఒక్కరూ అనునిత్యం ఏదో ఒక సహాయ కార్యక్రమాలు చేసూనఉఊత ఉండాలని ఆయన వెల్లడించారు. ఒకరికి ఒకరు సహాయం చేసుకుంటేనే సమాజం అభివృద్ధి చెందుతుందని ఆయన పేర్కొన్నారు. ఇన్వెర్టర్ ను అందజేసినందుకు పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డికి విద్యార్థులు, జజంగమ సమాజ పెద్దలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వేద పాఠశాల పండితులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సేవభావాన్ని అలవర్చుకోవాలి : ఎంపిటిసి శ్రీశైలం


విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ చేస్తున్న ఎంపీటీసీ శ్రీశైలం

**షాద్‌నగర్, ఆగస్టు 25, (ప్రభాతవార్త) :** ప్రతి ఒక్కరు సేవా భావాన్ని అలవర్చుకోవాలని ఎంపీటీసీల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కావలి శ్రీశైలం అన్నారు. గురువారం ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని ఎలికట్ట, హాజిపల్లి గ్రామాలలోని అంగన్‌వాడీ కేంద్రాలకు ఎంపీటీసీల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కావలి శ్రీశైలం కార్పెట్లు, ప్లేట్లు, గ్లాసులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జీవితంలో మనం ఎంత సంపాదించామనేది ప్రధానం కాదని, సమాజాభివృద్ధికి ఎంత సేవ చేశామనది ముఖ్యమని అన్నారు. ఎంత సంపాదించినా కలగని సంతృప్తి ఇతరులకు మనవంతు సహాయ సహకారాలు అందించినప్పుడు నిజమైన తృప్తి లభిస్తుందని అన్నారు. చిన్నారులకు విద్యాబుద్ధులు నేర్పించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు శారదమ్మ, రోజా, రంగమ్మ, నాయకులు రాజు, శివ, యాదగిరి, రాజు, శ్యామ్‌కుమార్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.


మైసమ్మతల్లి బోనాల సందర్భంగా ఆమనగల్లులో బోనం ఎత్తుకున్న మహిళలు

# కలెక్టర్ కార్యాలయం ప్రారంభోత్సవానికి టిఆర్‌ఎస్ నాయకులు

**తలకొండపల్లి ఆగస్టు25,ప్రభాతవార్త :**
రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ప్రారంభోత్సవానికి గురువారం తలకొండపల్లి మండల టిఆర్‌ఎస్ నాయకులు భారీగా తరలివెళ్లారు.తలకొండపల్లి మండల టిఆర్‌ఎస్ సీనియర్ నాయకులు సీఎల్ శ్రీనివాస్ యాదవ్,ఆమనగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,టిఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కుమ్మరి శంకర్ ఆధ్వర్యంలో వివిధ గ్రామాల నుంచి టిఆర్‌ఎస్ కార్యకర్తలు భారీ ఎత్తున తరలివెళ్లారు.రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం తుక్కుగూడ సమీపంలోని కొంగరకలాన్‌లో నూతనంగా కలెక్టర్ కార్యాలయ సముదాయాన్ని నిర్మించి గురువారం ముఖ్యమంత్రి కెసిఆర్ ఆధ్వర్యంలో ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా వార్డు మాట్లాడుతూ..రంగారెడ్డి జిల్లా ప్రజలకు అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా నూతన కలెక్టర్ కార్యాలయం ప్రారంభించడం శుభపరిణామమని హైదరాబాద్‌లో ఉండటం వల్ల అనేక ఇబ్బందులకు గురి అయినట్లు వారు తెలిపారు.జిల్లా కార్యాలయంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటు చేయడం జిల్లా ప్రజలకు ఎంతో మేలు సౌకర్యం కలిగిన అయిందని వారు తెలిపారు.అంతకుముందు ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి టిఆర్‌ఎస్ సీనియర్


కెసిఆర్ సభకు వెళ్తున్న టిఆర్‌ఎస్ నాయకులు

నాయకులు సీఎల్ శ్రీనివాస్ యాదవ్,ఆమనగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,జిల్లా కో ఆప్షన్ సభ్యులు ముజీబుర్ రెహమాన్,టిఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కుమ్మరి శంకర్,సీనియర్ నాయకులు దశరథ్ నాయక్,సమన్వయ సమితి మండల అధ్యక్షుడు నరసింహ ,సర్పంచ్‌లు స్వప్న భాస్కర్ రెడ్డి, ఈశ్వర్ నాయక్,నూక శేఖర్‌తో పాటు ఆయా గ్రామాల టిఆర్‌ఎస్ కార్యకర్తలు మాజీ ప్రజాప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

**మేడ్చల్, ఆగస్టు 25. ప్రభాతవార్త :**
మేడ్చల్ మున్సిపాలిటికి చెందిన సాకరబోయిన మల్లేష్‌కు మంజూరైన రూ 45 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును స్థానిక నాయకులు గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మున్సిపల్ కౌన్సిలర్ శ్రీనివాస్‌రెడ్డి,మాజీ ఉప సర్పంచ్ నర్సింహరెడ్డి, నాయకులు సందీప్‌గౌడ్, చింటు ముదిరాజ్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## వృత్తినైపుణ్య శిక్షణ కేంద్రంలో దరఖాస్తుల స్వీకరణ

**-జిల్లా యువజన,క్రీడల అధికారి బలరామరావు**

**శామీర్‌పేట, (మేడ్చల్ జిల్లా ప్రతినిధి)**
**ఆగస్టు 25, ప్రభాతవార్త**
దేవరయాంజాల్‌లోని ఎస్సీ రెసిడెన్షియల్ స్కూల్ భవనంలో నిర్వహిస్తున్న వృత్తినైపుణ్య శిక్షణ కేంద్రంలో రెండవ బ్యాచ్ సెప్టెంబరు 1వ తేదీ నుంచి ప్రారంభిస్తున్నందున ఆసక్తి ఉన్న వారి నుంచి వివిధ ట్రేడ్‌లలో ధరఖాస్తులు కోరుతున్నట్లు మేడ్చల్ జిల్లా యువజన,క్రీడల అధికారి బలరామారావు పేర్కొన్నారు. జిల్లా యువజన,క్రీడల శాఖ ఆధ్వర్యంలో వృతి నైపుణ్యశిక్షణ కేంద్రం నిర్వహించటం జరుగుతుంది. జిల్లాలోని శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీ పరిధిలోని దేవరయాంజాల్‌లో వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రం మొదటి బ్యాచ్ పూర్తి కావటంతో ఇక రెండవ బ్యాచ్‌ను కొనసాగించటానికి ఆసక్తి గల వారి నుంచి ధరఖాస్తులు కోరుతున్నట్లు ఆయన తెలిపారు. దీనిలో టైలరింగ్, బ్యూటీషియన్, కంప్యూటర్, మొబైల్ సర్వీసింగ్, డొమెస్టిక్ ఎలక్ట్రీషియన్, సోలార్ టెక్నీషియన్, సిసిటివి, కెమెరా ఇన్‌స్టాలేషన్ రిపేరింగ్ వివిధ ట్రేడ్‌లలో శిక్షణ ఇవ్వటం జరుగుతుందన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు వెంటనే ధరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. వివరాలకు వృత్తినైపుణ్య శిక్షణ కేంద్రంలో లేదా 9290217274ను ఫోన్‌నెంబర్‌లో సంప్రదించవచ్చని ఆయన అన్నారు.

## అంతాయిపల్లి బాధితులను ఆదుకోవాలి : సిపిఐ

**-కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేసిన వైనం**

**శామీర్‌పేట, (మేడ్చల్ జిల్లా ప్రతినిధి) ఆగస్టు 25, ప్రభాతవార్త**
అంతాయిపల్లిలో భూములు కోల్పోయిన బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని మేడ్చల్ జిల్లా సిపిఐ కార్య దర్శి డిజి సాయిలుగౌడ్ కోరారు. గురువారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో కలెక్టర్ హరీశ్‌ను కలిసి సిపిఐ నాయకులు వినతిపత్రాన్ని అందజేశారు. శామీర్‌పేట మండలం అంతాయిపల్లిలోని సర్వే నెంబరు 87లో 52ఎకరాల 20గుంటల భూములను అంతాయిపల్లికి చెందిన ఎస్సీ,బిసి రైతులు కోల్పోవటం జరిగింద న్నారు. బాధిత ఎస్సీ,బిసిలకు డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు ఇవ్వాలని, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, రెండు ఎకరాలు అంతాయిపల్లిలోని గ్యాప్ ఏరియా సర్వేనెంబరు 133 గల భూమిలో ఇళ్ల స్థలాలకు కేటాయించాలని కలెక్టర్‌ను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. దీనిలో ఆయనతో పాటు తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం మేడ్చల్ జిల్లా గౌరవాధ్యక్షులు సిహెచ్ దశరథ, జిల్లా రైతుసంఘం అధ్యక్షులు నిమ్మల నర్సింహ్మా, కార్యదర్శి వెంకట్‌రెడ్డి, శామీర్‌పేట మండల సిపిఐ కార్యదర్శి వెంకటాచారి, ఎం.మహేందర్, కలమ్మ, ఎం.లక్ష్మి, దేవమ్మ, చిన్న లక్ష్మి, పాల్గొన్నారు.

## తూంకుంట మున్సిపాల్టీ కాంగ్రెస్ నాయకులు ఐలయ్య మృతి

**-సంతాపం వ్యక్తం చేసిన కాంగ్రెస్ నాయకులు**

**శామీర్‌పేట, ఆగస్టు 25, ప్రభాతవార్త**
తూంకుంట మున్సిపాల్టీ కాంగ్రెస్ ఓబిసి ఉపాధ్యక్షులు కోరె ఐలయ్య యాదవ్ (అశోక్) అనారోగ్యంతో ఉండి హాస్పిటల్‌లో మృతిచెందారు. ఈ విషయం తెలుసుకున్న మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్లు సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి, తోటకూర జంగయ్యయాదవ్‌లు వారితో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు హకీంపేట్‌లోని ఆయన నివాసంకు వేరువేరుగా విచ్చేసి మృతదేహం వద్ద నివాళులు అర్పించారు. ప్రగాఢ సంతాపం వ్యక్తం చేసి బాధిత కుటుంబానికి సానుబూతిని తెలియజేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్నట్లు పేర్కొన్నారు. దీనిలో తూంకుంట మున్సిపాల్టీ కాంగ్రెస్ అధ్యక్షులు బి.జైపాల్‌రెడ్డి, టిపిసిసి కిసాన్‌సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.వేణుగోపాల్‌రెడ్డి, శామీర్‌పేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు వై.శంకర్‌గౌడ్, మూడుచింతలపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు బి.నర్సింలుయాదవ్, మండల కోఆప్షన్ ఎండి ముజీబ్, జిల్లా నాయకులు ఎం.మహేందర్‌యాదవ్, ఇ.జగన్, జాఫర్, రవిగౌడ్, గోపాల్‌రెడ్డి, మల్లేశ్, శ్రీనివాస్‌యాదవ్, వెంకటేశ, బన్నీ, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి జోషికి బిజెపి శ్రేణుల ఘన స్వాగతం

**ఘట్‌కేసర్, ఆగస్టు 25, ప్రభాతవార్త:**
ఘట్‌కేసర్ మండలం ఎదులాబాద్ గ్రామానికి విచ్చేసి కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాలు, బొగ్గు గనులశాఖ మంత్రి ప్రహ్లాద్ వెంకటేశ్ జోషికి ప్రజాప్రతినిధులు, బిజెపి నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. మంత్రి జోషి రాష్ట్ర, జిల్లా నాయకులతో కలిసి శ్రీగోదామన్నార్‌రంగనాయకస్వామి,శ్రీవేణుగోపాలస్వామి దేవాలయాలను సందర్శించారు. ఈసందర్భంగా ఆలయంలో స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేయగా ధర్మకర్తలు సన్మానించి ఆశీర్వచనం అందజేశారు. అనంతరం గంగపుత్ర ఫంక్షన్‌హాలులో జరిగిన పిఎం కిసాన్ సమ్మాన్‌నిధి పథకం లబ్దిదారులు, రైతుల సదస్సులో పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం రైతులు, నిరుపేదల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను మంత్రి వివరించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన నుంచి ఇప్పటి వరకు అందించిన కేంద్ర నిధులను స


ఎదులాబాద్‌లో కేంద్ర మంత్రి ప్రహ్లాద్‌జోషికి నాగలిని బహుకరిస్తున్న బొక్కోనిగూడ రైతులు

మావేశంలో రైతులకు తెలియజేశారు. ఈసందర్భంగా బొక్కోనిగూడకు చెందిన రైతులు మంత్రికి నాగలిని బహుకరించారు. ఘట్‌కేసర్ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి ఆధ్వర్యంలో టిఆర్‌ఎస్‌పార్టీ నుంచి అరుణ్ కుమార్, ప్రణయ్, మహేశ్‌లు ఆపార్టీకి గుడ్‌బై చెప్పి మంత్రి జోషి సమక్షంలో బిజెపిలో చేరారు. బిజెపి బలోపేతానికి మేడ్చల్ నియోజకవర్గంలో పెద్దఎత్తున ఇతర పార్టీలను వీడి చేరుతున్నారని ఎంపిపి తెలిపారు.

## కూల్చివేతలో వెలువడిన వస్తువులను తరలించిన వారిపై చర్యలు తీసుకోవాలి

**మేడ్చల్, ఆగస్టు 25. ప్రభాతవార్త :**
కూల్చివేసిన పాఠశాల భవణాల నుండి వెలువడిన వస్తువులను అక్రమంగా తరలించిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని పూడూర్ గ్రామప్రజలు కోరారు. మేడ్చల్ మండలం పూడూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలపు రాతన భవనాలను కొన్ని రోజుల క్రితం కూల్చివేశారు. కాగా అందులో వెలు వడిన రాళ్లు,ఇనుప సీకులకు కొంతమంది అక్రమంగా వారు నిర్మించికుం టున్న నిర్మాణాల వద్దకు ట్రాక్టర్ల ద్వారా తరలించి దోపిడికి పాల్పడుతు న్నారని పలువురు ఆరోపించారు. తరలించినవారిని గ్రామ పంచాయతీ అధికారులు గుర్తించి వారిపై పోలీసులకు ఫిర్యాదు చేయాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలోని సామాగ్రిని కొల్లగొడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని పలువురు గ్రామస్తులు డిమాండ్ చేశారు.

PUBLIC NOTICE
The General public is hereby informed that our client Shriram City Union Finance Limited, Direct Channel Branch Himayathnagar Hyderabad, is dealing with financing business in the course of business SMT.HASINA BEGUM W/O SRI MOHAMMED BABA MIYA & SRI MOHAMMED BABA MIYA S/O LATE SRI MOHAMMED MABHOOB ALI approached our client for finance and accepted to deposit his title deeds in respect of his property i.e.,
SCHEDULE OF THE PROPERTY
SCHEDULE OF THE PROPERTIES
Item No.I (Reg. Sale Deed Bearing Document No.5584 of 2016, dt:17-10-2016). All that thepiece and parcel of the Plotat Bearing No.25 Part (East Part), admeasuring 122 Square Yards or equivalent to 102-00 Square Meters (Out of 244 Square Yards) in Survey No.236, situated at Shankarpally Village and Mandal, Ranga Reddy District under Shankarpally Grampanchayat and bounded by: North:- Plot No.25 Part, South:-Land of Neighbour's, East:-22'-0" Wide Road, West:-Plot No.25 Part.
Item No.II (Reg. Sale Deed Bearing Document No.5583 of 2016, dt:17-10-2016). All that the piece and parcel of the Plotat Bearing No.25 Part (West Part), admeasuring 122 Square Yards or equivalent to 102-00 Square Meters (Out of 244 Square Yards) in Survey No.236, situated at Shankarpally Village and Mandal, Ranga Reddy District under Shankarpally Grampanchayat and bounded by: North:- Plot No.25, South:- Land of Neighbour's, East:- Plot No.25 Part, West:-40'-0" Wide Road, towards security for the loan availed by him, If any person or persons having any claim, right, title or interest in the above said property may approach the undersigned within 7 days from the date of this publication or else our client will proceed with the transaction.
K. NAGA SRI VALLI
Advocate,
HIG II Block No..8, Flat no. 5
Baghlingampally, Hyderabad500044
Email:Nagasri valli@yahoo.co.in
Mobile: 9395375845

## రైతులు పంటసాగు వివరాలు నమోదు చేసుకోవాలి



పంటలను పరిశీలిస్తున్న అధికారులు

**బొంరాస్‌పేట్, ఆగస్టు25ప్రభాతవార్త :**
బొంరాస్‌పేట్ మండల పరిధిలోని బొంరాస్‌పేట్,తుంకిమెట్ల గ్రామాల్లో డిడిఏ జ్యోతిర్మయి (సిఆర్‌డిఏ) పర్యటించారు.రైతులు సాగుచేస్తున్న పంటల వివరాలను సంబంధిత ఏఈఓల దగ్గర నమోదు చేసుకోవాలని తెలిపారు.నమోదు చేస్తున్న విధానంను పరిశీలించి ఏలా నిర్వహిస్తున్నారో పరిశీలించడం జరిగిందని వారు తెలిపారు.ఈ నెల చివరి వరకు ప్రతి రైతు సర్వేనంబర్ల వారిగా వేసిన పంటల వివరాలను తప్పకుండా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని రైతులకు సూచించడం జరిగింది.ఈ నమోదు ప్రక్రియ వలన పండించిన పంటలను మార్కెట్‌చేయడంలో ఉపయోగపడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో కొడంగల్ ఏడిఏ శంకర్ రాథోడ్,మండల వ్యవసాయ అధికారి పద్మావతి,ఏఈఓలు స్వాతి,శైలజ,రైతులు విరేశలింగం,తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ అభివృద్ధికి దాతలు సహకరించాలి: చైర్మన్



అన్నోజిగూడ సాయినగర్ కాలనీలో భూగర్భడ్రైనేజిని ప్రారంభించిన చైర్మన్ బి. కొండల్ రెడ్డి

**ఘట్‌కేసర్ రూరల్, ఆగస్టు 25, ప్రభాతవార్త:**
మున్సిపల్ అభివృద్ధికి దాతలు సహకరించాలని చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపల్ పరిధిలోని అన్నోజిగూడ సాయి నగర్ కాలనీలో దాతలు అందజేసిన ఆరు లక్షల 60 వేల రూపాయల ఆర్థిక సహాయంతో నిర్మించిన భూగర్భడ్రైనేజిని గురువారం చైర్మన్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ మున్సిపల్ అభివృద్ధికి స్వచ్ఛంద సంస్థలు, దాతలు తమ వంతు సహకారం అందిస్తే త్వరితగతిన ప్రజా సమస్యలు పరిష్కరమై అభివృద్ధి చెందుతుందని అన్నారు. సాయి నగర్‌లో భూగర్భడ్రైనేజి నిర్మాణం కొరకు సహకరించిన దాతలు సునీల్ రెడ్డి, నర్సింహ రెడ్డి, అమర్, లింగారావులను చైర్మన్ శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్‌తో పాటు వైస్ చైర్మన్ నానావత్ రెడ్యానాయక్, కమిషనర్ ఎ. సురేశ్, ఏఈ. నరేశ్, మున్సిపల్ టీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శేఖర్ ముదిరాజ్, నాయకులు జితేందర్ నాయక్, కేఎం. రెడ్డి, రాంరెడ్డి, శ్రీనివాస్, బి. రాజేశ్వర్ రెడ్డి, నల్లవెల్లి మురళి, వినయ్ రెడ్డి, వర్క్ ఇన్‌స్పెక్టర్ సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు వైద్యపరీక్షలు



వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

**బొంరాస్‌పేట్,ఆగస్టు25 ప్రభాతవార్త :**
నేషనల్ హెల్త్ మిషన్ ప్రవేశపెట్టిన (భారత కుటుంబ ఆరోగ్యశాఖ) పథకం ద్వార ఆర్‌బిఎస్‌కె (రాష్ట్రీయ బాల స్వస్థ్య) కార్యక్రమం ఆధ్వర్యంలో బాపల్లితాండ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎండి దివ్య, ఎంఓ గౌతమ్‌రాజ్,ఎఎన్ఎం సాయి చైతన్య డాక్టర్ల బృందం 18 సంవత్సరాల వయస్సు వరకు ఉన్న విద్యార్థులకు వైద్యాపరీక్షలు నిర్వహించడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు గౌరా రంగోపాల్ తెలిపారు.అందులో ఆరుమంది విద్యార్థులకు వివిధ రకాల సమస్యలు ఉన్నాయని వారిని ఆసుపత్రికి రిఫర్ చేస్తూ ధ్రువపత్రాలు జారీ చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్స్ లక్ష్మి,రాజమణి,ఎస్ఎంసి సభ్యులు శాంతబాయి తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ నెంబర్ వన్ ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి



ఆసరా పింఛన్ ప్రొసిడింగ్స్‌ను అందిస్తున్న ఎమ్మెల్యే

**కొడంగల్ రూరల్, ఆగస్టు, 25 (ప్రభాతవార్త):**
సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం నెంబర్ వన్ అని ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి అన్నారు. గురువారం స్థానిక కేఎస్‌వీ ఫంక్షన్ హాలులో ప్రభుత్వం నూతనంగా అర్హులైన లబ్ధిదారులకు మంజూర్ చేసిన ఆసరా పింఛన్ ప్రొసిడింగ్‌లను ఎమ్మెల్యే అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో అమలు కాని సంక్షేమ పథకాలను సీఎం కేసీఆర్ తెలంగాణలో అమలు చేస్తున్నారన్నారు. వృద్ధులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు, వితంతువులు తదితరులకు ఆసరా పింఛన్‌లతో ఆదుకోవడం జరుగుతుందన్నారు. అర్హులైన లబ్ధిదారులు పింఛన్‌లను సద్వినియోగం చేసుకోవాలన్నారు. సాంకేతిక లోపంతో పింఛన్‌లు రాని వారు ఈ నెల చివరిలోపు గ్రామాల్లో సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులకు దరఖాస్తులు అందించాలన్నారు. అర్హులైన వారందరికీ పింఛన్‌లు అందించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మండలంలోని 26 గ్రామ పంచాయతీలకు సంబంధించి మొత్తం 1000 మందికి పింఛన్‌లు మంజూరైనట్లు ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రా మాల సర్పంచ్‌లు, నాయకులు,పింఛన్ లబ్దిదారులు పాల్గొన్నారు.

## ఇంటింటి సర్వే చేసి అర్హులకు న్యాయం చేస్తాం

### -మున్సిపల్ చైర్మన్ జగదీశ్వర్‌రెడ్డి

**కొడంగల్,ఆగస్టు25ప్రభాతవార్త :**
కొడంగల్ మున్సిపాల్ పరిధిలోని అర్హులందరికి ఆసరా ఫించన్లు మంజూరు చేయిస్తామని మున్సిపల్ చైర్మన్ జగదీశ్వర్ జగదీశ్వర్‌రెడ్డి అన్నారు.గురువారం నాడు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ... కొడంగల్ మున్సిపల్‌కు 169మందికిఫించన్లు మంజూరైనట్లు అయన తెలిపారు.ఇంకా చాలామంది అర్హులు ఉన్నారని, ప్రజలకు సరైన అవగాహన లేకపోవడంతో దరఖాస్తు చేసుకోలేదన్నారు.మెప్మా సిబ్బంది నిర్లక్ష్యంగా ఉన్నట్లు అయన చేప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఫించన్ ఇప్పించాలనే ఉద్దేశంతో మున్సిపల్ పరిధిలో ఇంటింటి సర్వే నిర్వహించి అర్హత ఉన్నవారందరికి ఫించన్లు అందేవిధంగా కృషి చేస్తామని అన్నారు.ఈ విషయంలో ప్రజలు సహకారించాలని ఆయన ప్రజలను కోరారు.

# కాంగ్రెస్ హయాంలోనే అభివృద్ధి పనులు

### -టిఆర్ఎస్, బిజెపిలను నమ్మి మోసపోకండి
### -మాజీ మంత్రి ప్రసాద్‌కుమార్
### -మోత్కుపల్లి గ్రామంలో రచ్చబండ

**కోట్‌పల్లి, ఆగస్టు 25 ప్రభాతవార్త :**
కాంగ్రెస్ పార్టీ హయంలోనే అభివృద్ధి పనులు జరిగాయని కాంగ్రెస్ పార్టీ మాజీ మంత్రి ప్రసాద్‌కుమార్ అన్నారు. కోట్‌పల్లిమండల పరిధిలోని మోత్కుపల్లి గ్రామంలో గురువారం నాడు రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ. టీఆర్ఎస్ పార్టీ,ఒక మోసపూరితమైన పార్టీ అన్నారు. సీఎం కేసీఆర్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు ఇంత వరకు నేరవేర్చలేదన్నారు. పేదల కోసం సీఎం కేసీఆర్ చేసింది ఏమి లేదన్నారు. రైతులకు మూడు ఎకరాల భూమి ఇంత వరకు లేదన్నారు. చమురు, నిత్యవసర ధరలను పెంచుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సామాన్యులకు నడ్డి విరిస్తుందన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం ఇంత వరకు రైతులకు రుణమాఫీ లేదన్నారు. దళితబంధు ఇస్తున్నామని చేప్పడం తప్ప ఇవ్వడం లేదని అది కుడా టీఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులకే దళితబంధు ఇస్తున్నారన్నారు. ప్రతి గ్రామంలో దళితులు లేరా అని అయన మండిపడ్డారు. ప్రతి గ్రామంలో ఎంతో మంది పేదలు ఉన్నారని అది కాకుండా టీఆర్ఎస్ పార్టీకి చెందిన కార్యకర్తలకే దళితబంధు ఇవ్వడం సిగ్గుచేటన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ రావడం



మోత్కుపల్లి గ్రామంలో రచ్చబండ కార్యక్రమంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ మాజీ మంత్రి ప్రసాద్‌కుమార్,

ఖాయమన్నారు. కాంగ్రెస్ పార్టీ రాగనే రైతు డిక్లరేషన్ తూచ తప్పకుండా అమలు చేసి తీరుతామన్నారు. బ్యాంకులకు రుణాలను రైతులు ఎవ్వరు చెల్లించకుడదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగనే రూ. 2 లక్షల రూపాయాలు ఏకకాలంలో మాఫీ చేస్తామన్నారు.ఎమ్మెల్యే నియోజక వర్గంలో ఒక పని కుడా చేయడం లేదని అభివృద్ధి పనులకు సంబందించి జీఓ కానీ ప్రొసిడింగ్ కానీ తీసుకరాలేదన్నారు. వికారాబాద్ జిల్లా కలెక్టరు కార్యాలయం ప్రారంబోత్సహనికి ముఖ్యమంత్రి కేసీఆర్ వచ్చి ఒక రూపాయి కుడా మంజూరు ఇవ్వలేదన్నారు. ఈకార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వాహిద్ మియా,జిల్లా కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు సతీష్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా సెక్రెటరీ నర్సింహరెడ్డి, కాంగ్రెస్ పార్టీగ్రామ అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసెడెంట్ రాంచెంద్రరెడ్డి, టీల్లు, కాంగ్రెస్ పార్టీ మండల సెక్రెటరీ మాజీ సర్పంచు శ్రీనివాస్‌గౌడ్,బార్వాద్ ఎంపీటీసీ నర్సింహరెడ్డి,మండల యూత్ నాయకుడు ఏసు, మండల యూత్ అధ్యక్షుడు అక్బర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రామునాయక్, బార్వాద్ నర్సిములు, రాంపూర్ మాజీ సర్పంచు ప్రభాకర్‌రెడ్డి, రాంపూర్ ఉప సర్పంచు అజీమోద్దిన్, పార్టీ కార్యకర్తలు లవకుమార్, శశి, సోషల్‌మీడియా రాంరెడ్డి, ఏసు అనంద్, దుర్గుంచెర్వు పాండు, ఖజా, మోనచారీ, అమీర్‌పటేల్, పాల్గోన్నారు.

# ప్రతి ఒక్కరూ దైవభక్తిని కలిగి యుండాలి

### -జడ్పి చైర్‌పర్సన్ సునీతామహేందర్‌రెడ్డి

**పెద్దేముల్, ఆగస్టు 24, ప్రభాతవార్త:**
ప్రతి ఒక్కరు దైవభక్తిని కలిగి యుండాలని జడ్‌పి చైర్‌పర్సన్ సునితామహేందర్‌రెడ్డి అన్నారు. గురువారం పెద్దేముల్ మండల పరిధిలోని మంబాపూర్‌లో గోపాలక్రిష్ణ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి జడ్‌పి చైర్‌పర్సన్ సునితామహేందర్‌రెడ్డి, జడ్‌పిటిసి ధారాసింగ్, పెద్దేముల్ సొసైటి చైర్మెన్ ద్యావరి విష్ణువర్ధన్‌రెడ్డి, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు బలవంతురెడ్డి, మండల టిఆర్ఎస్‌పార్టీ మాజీ అధ్యక్షుడు డివై నర్సిములు, యువ నాయకులు రుద్రారం మహిపాల్‌రెడ్డి, బిజేపి జిల్లా ప్రధానకార్యదర్శి యు.రమేష్, సాహు శ్రీలత తదితరులు పాల్గొని పూజలు నిర్వహించారు. విగ్రహ ప్రతిష్టాపన సందర్భంగా హోమాలు, మూడు రోజుల పాటు భజన కార్యక్రమాలు నిర్వహించారు. రాధక్రిష్ణుల కల్యాణం అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల టిఆర్ఎస్ మాజీ అధ్యక్షుడు ఎస్.నారాయన్‌రెడ్డి, బిజేపి పార్టీ అధ్యక్షుడు సందీప్, సర్పంచ్ ఆర్.శ్రావన్, యంపిటిసి వై.శ్రీనివాస్, గ్రామ పెద్దలు బల్ల మల్లయ్య, జుంటుపల్లి నర్సిములు, ముదిని రాములు, జి.క్రిష్ణరెడ్డి,



పూజలు నిర్వహిస్తున్న జడ్పిచైర్‌పర్సన్

ఆర్ నర్సిములు,ఎన్.భీమయ్య, భజన మండలి కమిటి అధ్యక్ష కార్యదర్శులు వర ప్రసాద్‌గౌడ్, విజయ్, టి,రాములు, బంటారం బీంలు, సాకలి నర్సిములు, జెట్టప్ప, కమ్మరి శ్రీనివాస్, శివారెడ్డి,మండలి రాములు, హాకీంపెట దస్థప్ప, మంతటి లాలప్ప,సంగెం హన్మయ్య, హర్షవర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు మొదలు పెట్టేది ఎప్పుడు?

### - వైఎస్సార్‌టీపీ నియోజకవర్గ కోఆర్డినేటర్ ఎండి ఇబ్రహీం

**షాద్‌నగర్, ఆగస్టు 25, (ప్రభాతవార్త) :**
షాద్‌నగర్ ప్రాంత ప్రజల చిరకాల వాంఛ అయిన లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు ప్రారంభించేది ఎప్పుడు... ప్రజల సమస్యలు తీర్చేదెప్పుడు... అంటూ వైఎస్సార్‌టీపీ పార్టీ షాద్‌నగర్ నియోజకవర్గ కోఆర్డినేటర్ ఎం.డి. ఇబ్రహీం టీఆర్ఎస్ పాలన తీరుపై తీవ్ర విమర్శలు చేశారు. వైఎస్సార్‌టీపీ అధినేత్రి వైఎస్ షర్మిలమ్మ ఆదేశాల మేరకు గురువారం షాద్‌నగర్ వైఎస్సార్‌టీపీ నియోజకవర్గం కోఆర్డినేటర్ ఎం.డి ఇబ్రహీం పార్టీ నాయకులతో కలిసి లక్ష్మీదేవిపల్లి రిజర్వయర్ ప్రాజెక్టును పరిశీలించడానికి వెళ్లారు. ఈ సందర్భంగా ఎం.డి. ఇబ్రహీం మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ షాద్‌నగర్ ప్రాంత ప్రజలకు ఎంతో ముఖ్యమైన లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ పనులను నిర్లక్ష్యం చేస్తూ... షాద్‌నగర్ ప్రాంత ప్రజలను మబ్యపెడుతూ మోసం చేస్తున్నారని ఆయన విమర్శించారు. లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ వద్ద కూర్చీ వేసుకొని మరి పనులు చేయిస్తానని హామీ ఇచ్చిన కేసీఆర్ ఆ హామీని విస్మరించారని ఆయన ఎద్దేవా చేశారు. కేసీఆర్ మాటలు కోటలు దాటుతాయి కానీ ఒక్క పని సహితం ముందుకు వెళ్లదని, ఫామ్‌హౌస్‌లో హాయిగా సేద తీర్చుకుంటూ రైతులకు మాత్రం గంజి బువ్వ పెట్టడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ పాలనలో రాష్ట్రం అస్తవ్యస్తంగా తయారవుతుందని ఆయన ఆరోపించారు. వైఎస్సార్‌టీపీ పార్టీ ఆధ్వర్యంలో లక్ష్మీదేవిపల్లి



రిజర్వాయర్ స్థలాన్ని పరిశీలిస్తున్న వైఎస్సార్‌టీపీ నాయకులు.

ప్రాజెక్టు రిజర్వాయర్‌పై ఉద్యమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. షాద్‌నగర్ ప్రాంత ప్రజలకు ఎంతో ముఖ్యమైన ఈ రిజర్వాయర్ గురించి వైఎస్ షర్మిలమ్మ తెలుసుకున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ టీపీ పార్టీ నాయకులు అబ్దుల్లా, జలీల్, ఈదులపల్లి నరసింహా, అబ్దుల్, మహేందర్, వైఎస్ చౌదరి, ప్రదీప్, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సావాలు శాంతియుతంగా జరుపుకోవాలి



కార్యక్రమంలో నిబంధనలు సుచిస్తున్న ఎస్.ఐ రాజేంద్ర ప్రసాద్

**మర్పల్లి ఆగస్ట్ 25 ప్రభాతవార్త :**
గణేష్ ఉత్సవాలు ప్రజలు శాంతియుతంగా జరుపుకోవాలని మర్పల్లి ఎస్.ఐ రాజేంద్ర ప్రసాద్ గణేష్ ఉత్సవ కమిటి సంఘాల నాయకులను మర్పల్లి పోలిస్‌స్టేషన్ లో గణేష్ ప్రతిష్ఠాపన నిబంధనలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గణేష్ ప్రతిష్ఠన వద్ద సూచించిన నిబందనలు పాటించాలని అన్నారు. గణేష్ ప్రతిష్ఠపన చేసే వాళ్ళు ముందుగా పర్మిషన్ తిసుకోవాలని,అలాగే విధ్యుత్ అధికారుల పర్మిషన్ కుడా తిసుకోవాలని అన్నారు.మండపాల వద్ద సౌడ్‌బాక్సుల్లో భక్తి పాటలు మాత్రమే పేట్టాలని సూచించారు.

## కొంగరకలాన్ బహిరంగ సభకు తరలిన పార్టీ శ్రేణులు



కొంగరకలాన్ బహిరంగ సభకు తరలిన ఎమ్మెల్యే, జడ్పీటీసీ, పార్టీ నాయకులు

**షాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త :**
కొంగరకలాన్‌లో సీఎం కేసీఆర్ బహిరంగ సభకు షాబాద్ మండలం నుండి టీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు. గురువారం షాబాద్‌లో స్థానిక ఎమ్మెల్యే కాలె యాదయ్య, జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డిలు పార్టీ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ....సీఎం కేసీఆర్ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. ఈకార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు నర్సింగ్, నాయకులు నర్సింహ్మారెడ్డి, మధుసూదన్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి, మల్లేష్, దేవేందర్‌రెడ్డి, సంజీవ, గోపాల్‌నాయక్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు ఉన్నారు.

## భార్యను హత్య చేసి పరారైన భర్త

**శంషాబాద్ ఆగస్టు25,ప్రభాతవార్త :**
మద్యానికి బానిసగా మారిన ఓ వ్యక్తి కట్టుకున్న భార్యను కిరాతకంగా హతమార్చి పరారైన సంఘటన శంషాబాద్ ఆర్‌జిఐఏ పోలీస్ స్టేషన్ పరిధిలోని రాళ్లగూడ యాదవ బస్తీలో జరిగింది.ఆర్‌జీఐఏ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం నాగర్ కర్నూల్ జిల్లాకు చెందిన పెద్దలు అతని భార్య ధనమ్మ గత కొంతకాలంగా యాదవ కాలనీలో నివాసం ఉంటున్నారు.తాగుడుకు బానిసగా మారిన పెద్దలు దినమంతా మద్యం మత్తులో ఉంటూ పని లేకుండా వృధాగా తిరుగుతుంటారు.బుధవారం రాత్రి మద్యం మత్తులో ఉన్న అతడు భార్యతో గొడవపడి ఆమెను హతమార్చడు గుట్టుచప్పుడు కాకుండా అక్కడి నుండి పరారీ అయ్యాడు మృతురాలి సోదరుడు వెంకటేష్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## రాష్ట్రమొచ్చినా.....ఆగని ఆంధ్రోళ్ల మోసాలు

### -డబ్బులు ఎగ్గొట్టి వెళ్లిన రాజమండ్రి సబ్ కాంట్రాక్టర్
### -చావే శరణ్యం అంటున్న బాధితులు



ఆంధ్రోళ్ళ చేతిలో మోసపోయామని చెబుతున్న బాధితుల దృశ్యం

**నందిగామ ఆగస్టు25,ప్రభాతవార్త :**
తెలంగాణ రాష్ట్రమొచ్చిన ఆంధ్రోళ్ళ మోసాలకు అంతే లేకుండా పోయింది. కాయకష్టం చేసి నాలుగు రాళ్ల సంపాదించుకుని కుటుంబాలను పోషించుకునే అమాయకపు,అజ్ఞానపు శ్రమజీవులకు రావాల్సిన సుమారు రూ.62 లక్షలకుపైగా ఎగగొట్టి రాజమండ్రికి చెందిన శ్రీధర్,అతని అల్లుడు,కూతూరు పలాయనం చిత్తగించారు.నందిగామ మండలం చేగూరు శివారులో 20 /132/33కేవి విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణ పనులకు సబ్ కాంట్రాక్టర్ శ్రీధర్ పిలుపుమేరకు వెంగమ్మగూడ గ్రామానికి చెందిన వడ్డె శ్రీను ( గ్రానైట్ శ్రీను) సుమారు రూ.62 లక్షలపైగా రాయి,కంకర,బెండడి,డస్ట్,పని చేయడానికి మెస్త్రీలను సైతం అప్పగించి పనులు పూర్తి చేయించారు.నిర్మాణ పనులు పూర్తికాగానే సదరు సబ్ కాంట్రాక్టర్ శ్రీధర్ మరి కొందరూ ఫోనులను స్విచ్ఛాఫ్ చేసుకోని తాపీగా తమ సొంత ఊర్లుకు వెళ్లిపోయారు.రాత్రి పగలు రాళ్లు కొట్టె,చెమట చిందించి ఎప్పటికప్పుడు రాసుకున్న ఒప్పందం ప్రకారం వస్తు మెటీరియల్స్‌ను శ్రీను సప్లై చేశాడు.విద్యుత్ సబ్ స్టేషన్ పూర్తి అయ్యేవరకు డబ్బులిస్తానని నమ్మించిన సబ్ కాంట్రాక్టర్ చెప్పపెట్టకుండా అదృశ్యం కావడంతో వస్తు మెటీరియల్ సప్లై చేసిన శ్రీను,మెస్త్రీలు,పనులు చేసిన మధ్యప్రదేశ్ కూలీలు అవాక్కైయారు.పెరిగిన నిత్యావసర వస్తు ధరలు ఒకవైపు,చేసిన కష్టానికి వెతనం రాక ఇంకోవైపు పూట గడవక వంటి పూట వస్తులతో నరకం అనుభవిస్తున్నామని వలస కూలీలు గోడువెల బోసుకుంటున్నారు.తెలంగాణ రాష్ట్రమోస్తే బతుకులు మారుతాయని అనుకున్నామని,కాని తెలంగాణలో ఆంధ్రోళ్ళు ఇంత మోసం చేస్తారని అనుకోలేదని గోడువెల్ల బోసుకుంటున్నారు.



భూలక్ష్మమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య,ఎంపిపి మల్గారి విజయలక్ష్మి,రమణారెడ్డి,జడ్పిటిసి సభ్యురాలు మర్పల్లి మాలతి కృష్ణారెడ్డి,మాజీ జడ్పిటిసి సభ్యుడు మంగలి బాల్ రాజ్,వైస్ ఎంపిపి కర్నె శివ ప్రసాద్,చేవెళ్ల గ్రామ ఉప సర్పంచ్ గంగి యాదయ్య,మాజీ ఉప సర్పంచ్ శ్రీనివాస్ యాదవ్,నాయకులు,గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

## శంషాబాద్ నుండి భారీగా తరలిన టిఆర్ఎస్ శ్రేణులు



కలెక్టరేట్ ప్రారంభోత్సవానికి తరలిన శంషాబాద్ టిఆర్ఎస్ నాయకుల దృశ్యం

**శంషాబాద్ ఆగస్టు24,ప్రభాతవార్త :**
కొంగరకలాన్‌లో నిర్మించిన రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయ నూతన భవనం ప్రారంభోత్సవానికి రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ వస్తుండడంతో శంషాబాద్ నుండి పార్టీ నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో బయలుదేరి వెళ్లారు.మండల టిఆర్ఎస్ అధ్యక్షుడు కొడిగంటి చంద్రారెడ్డి,జడ్పిటిసి నీరటి తన్వీరాజు,ఎంపిపి జయమ్మ శ్రీనివాస్,వైస్ ఎంపిపి నీలం మోహన్ నాయక్,మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు దండు ఇస్తారి ఆధ్వర్యంలో వివిధ గ్రామాలకు చెందిన ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు తరలివెళ్లారు. శంషాబాద్ మండల నుండి 500 వాహనాలలో కార్యకర్తలతో ర్యాలీగా బయలుదేరినట్లు వారు తెలిపారు.రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయానికి కొత్త భవనానికి ప్రారంభోత్సవం చేయడంతో ఇకపై ప్రజలు హైదరాబాద్ నగరానికి తరలివెళ్లే అవస్థలు తప్పుతాయని కొత్త కార్యాలయ భవనం వల్ల రంగారెడ్డి జిల్లా ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్లు బి.సతీష్,బి.దవణాకర్ గౌడ్,సర్పంచ్‌లు దేవరకొండ రమేష్ యాదవ్,కొత్త మాధవి,యాదగిరి రెడ్డి,కల్పనా సింహారెడ్డి,వట్టెల సతీష్ యాదవ్,కటికల రాజ్ కుమార్,రామ్‌గోపాల్,ఎంపిటిసి సభ్యులు పూసల పాటి యాదయ్య,ఇందిరా కృష్ణ గౌడ్,ఘాన్సి మియా గూడ ఎల్లమ్మ తల్లి దేవాలయ కమిటీ చైర్మన్ గుగ్గిళ్ల రామనాథం ,పార్టీ నాయకులు నీరటి రాజు ముదిరాజ్,దిద్యాల శ్రీనివాస్,కాసుల బాలరాజ్,రాజశేఖర్ గౌడ్,మల్లికార్జున్, జిట్టెసిద్దులు,నీరటి శేఖర్ ముదిరాజ్,మోహన్ రావు,అనగోని శ్రీకాంత్ గౌడ్, జూకల్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి,సత్యానందం దేవులపల్లి, శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## పంట వివరాలు నమోదు చేయండి : డిడిఏ



పంటవివరాలు నమోదు చేయిస్తున్న జ్యోతిర్మయి

**దోమ.ఆగష్టు 25 ప్రభాతవార్త :**
రైతులు వేసిన పంటలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని వ్యవసాయ కమిషనర్ కార్యాలయ డిడిఏ అధికారి జ్యోతిర్మయి అన్నారు.గురువారం దోమ మండల పరిధిలోని ఉట్‌పల్లి గ్రామంలో రైతులు వేసిన పంటల వివరాలను పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... రైతులు ఈ సంవత్సరం వేసిన పంటల వివరాలను ఆయా గ్రామాలలో ఉన్న వ్యవసాయ విస్తరణ అధికారులకు సమాచారం అందించాలని తెలిపారు.ఈ విషయంపై రైతులకు తెలియజేయాలని వయ్వసాయ అధికారులకు సూచించారు. పంట వివరాల ప్రకారం వ్యవసాయ పంట గణాంకాలు తెలుస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో దోమ మండల వ్యవసాయ అధికారి ప్రభాకర్ రావు, వ్యవసాయవిస్తరణ అదికారి కావ్య,రైతులు పాల్గోన్నారు.

## దేవాలయానికి మాజీ ఎంపిపి రూ.1 లక్ష విరాళం



అమ్మవారిని దర్శించుకుని మేడ్చల్ మాజి ఎంపిపి పద్మజగన్‌రెడ్డి

**మేడ్చల్, ఆగస్టు 25. ప్రభాతవార్త :**
మేడ్చల్ మున్సిపాలిటిలో నూతనంగా నిర్మించిన పోచమ్మ, మైసమ్మ దేవాలయానికి మేడ్చల్ మాజీ ఎంపిపి పద్మ జగన్‌రెడ్డి రూ 1 లక్ష విరాళాన్నిఅందజేశారు. విగ్రహ ప్రతిష్ట మహోత్సవాల్లో భాగంగా గురువారం జరిగిన చివరి రోజుకార్యక్రమంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా తన వంతు సహకారంగా విరాళాన్ని అందజేసినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మున్సిపల్ కౌన్సిలర్ శివకుమార్, నాయకులు మోహన్‌రెడ్డి, శంకర్, లహరిరెడ్డి, వెంకటేష్, జగన్‌గౌడ్, లక్ష్మణ్, సత్యనారాయణ, భక్తులు పాల్గొన్నారు.

## సేవా దృక్పథం ఉంటే ఎవరైనా సహాయం చేయవచ్చు

### - బిజెపి నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీవర్ధన్‌రెడ్డి

**కొందుర్గు, ఆగస్టు 25, (ప్రభాతవార్త) :**
సేవాబావం అనేది మనిషి యొక్క ఆస్తులకు, అంతస్తులను బట్టి కాదని, మనస్సులో సేవా దృక్పదం ఉంటే ఎవరైనా సహాయం చేయవచ్చని బీజేపీ నియోజకవర్గ ఇంఛార్జ్ శ్రీవర్ధన్‌రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని విశ్వనాథ్‌పూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నోట్ పుస్తకాలను పార్టీ సీనియర్ నాయకులు అందెబాబయ్యతో కలిసి నోటు పుస్తకాలను బహుకరించారు. పార్టీ మండల ప్రధాన కార్యదర్శి అయిన పల్లెమోని గోపాల్‌తో కలిసి అందజేశారు. ప్రతి సంవత్సరం విద్యార్థులకు తనకు తోచనింత సహాయం చేస్తున్న గోపాల్‌ను శ్రీవర్ధన్‌రెడ్డి, అందెబాబయ్యలు అభినందించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల శాఖ అధ్యక్షుడు కోమరబండ శ్రీశైలం, కిసాన్‌మోర్చా జిల్లా కార్యదర్శి శివారెడ్డి, నాయకులు బోయ శంకర్, శ్రీశైలం, కుమార్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు నోటు పుస్తకాలను అందజేస్తున్న బీజేపీ నాయకులు